# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...

గురువారం 9, జనవరి 2025 | 8 పేజీలు





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-** భద్రాద్రి భూలోక వైకుంఠముగా మారింది.రంగు రంగుల విద్యుత్ కాంతలతో రామయ్య సన్నిధి కళకళలాడుతుంది.. రహదారులన్ని భక్తులతో నిండిపోయాయి గోదావరి పరిసర ప్రాంతాలు తలుక్కోమంటున్నాయి..వైకుంఠ ఏకాదశి ఏకాదశి పురస్కరించుకొని అత్యంత వైభవముగా నిర్వహించేతెప్పోత్సవం, నేత్రపర్వంగా సాగే ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు భద్రాచలంశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ముస్తాబయింది.. ఇప్పటికే నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు కనుల పండుగ సాగుతున్నాయి.. గురువారం నిర్వహించే తెప్పోత్సవానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం నాడు స్వామి వారు ఉత్తర ద్వారా నుంచి దర్శనం ఇస్తారు.. ఈ బృహత్తర ఘట్టాన్ని తిలకించేందుకు ఇప్పటికే భక్తులు భద్రాద్రి కి చేరుకుంటున్నారు.. సూర్యుడు ఉత్తర మార్గంగా ప్రయాణించి ధనస్సులోకి ప్రవేశించే సమయాన్ని వైకుంఠ ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు.. శ్రీ మహా విష్ణు వైకుంఠం నుంచి ధనుర్ ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి నాడు ఉత్తర ద్వారం గుండా ముక్కోటి దేవతలు దర్శనమిచ్చిన సమయముగా పురాణాల్లో ఉంది.. భద్రాది రామయ్య కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుంచి దర్శనం ఇస్తారు. వైష్ణవాలయంలో ఈ క్రతువు వైభవంగా నిర్వహిస్తారు.

వివరాలు 2 లో..

- వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు..
- తెపోత్స వానికి సిద్ధమైన హంస వాహనం..
- ఉత్తర ద్వార దర్శనానికి సర్వం సిద్ధం..
- వైభవంగా నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశ అధ్యయనోత్సవాలు..

# నేడే భద్రాద్రిలో తెప్పోత్సవం



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సర్వం సిద్ధం



- పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలానికి తరలి రావాలి
- నేటి నుండి 11వ తేదీ వరకు రివర్ ఫెస్టివల్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు
- భద్రాచలానికి విచ్చేసే భక్తులకు దైవ దర్శనం తో పాటు బోటింగ్, గిరిజన సంప్రదాయాలు
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )-** ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా నేటి నుండి 10వ తేదీ లో జరగబోవు తెప్పోత్సవం ,ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఉత్తర ద్వారం వద్ద సెక్టార్ అధికారులకు తెప్పోత్సవం మరియు ద్వార దర్శనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు అన్ని సెక్టార్ల అధికారులు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో ముక్కోటి ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. 2లో



## ఆసరా పింఛన్లు పెరిగేనా..?

### సందిగ్ధంలో పెన్షన్ దారులు..!

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు 4000 వేలు రూపాయలు చేస్తా మని గత నవంబర్ నెలలో ఎన్నికల సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీలు పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేశా రు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవం త్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం 4000 వేలు రూపాయలు ఇస్తారా..? లేక 2000 వే లు రూపాయలు ఇస్తారా..? లేక రైతుబంధు లాగే పింఛన్లు ఇస్తారా అని పెన్షన్ దారు లు అయోమయంలో ఉన్నారు.ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం 4000 వేలు రూపాయ లు పెంచి తమ హామీని నిలబెట్టుకుంటారా అనే సందిగ్ధంలో పింఛన్ దారులు కొట్టు మిట్టాడుతున్నారు. 2లో



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో

**ఖమ్మం, సూర్య బ్యూరో :** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉదయం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా

# నేడే భద్రాద్రిలో తెప్పోత్సవం





**మొదటి పేజీ తరువాయి**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం తేపోత్సవం శుక్రవారం ఉత్తర ద్వార దర్శనం ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీభారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.. ఉత్సవాలను తిలకించేందుకు ప్రజా ప్రతినిధులు వీఐపీలు, అధికార,అనధికార, ప్రముఖులు వచ్చే అవకాశం ఉంది.. దీంతో వాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు సాగుతున్నాయి.. స్వామివారిని గోదావరి జలవిహారానికి తీసుకొని వచ్చే సమయంలో భక్తులు స్వామి వారి వద్దకు దూ సుకోని రాకుండా రూ ప్ పార్టీతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు..

## వైకుంఠ ఏకాదశి చరిత్ర

వైకుంఠ ఏకాదశి ఎంతో పవిత్రమైన రోజు సకల జగత్తుకు సృష్టి స్థితి లయ కారకుడైన శ్రీమన్నారాయణ కి ప్రీతిపాత్రమైన సుధీనం కూడా సూర్యుడు ధను రాశిలో ప్రవేశించిన ధనుర్మాస కాలము దేవతలకు బ్రహ్మ ముహూర్త కాలం ఆ తర్వాత వచ్చే శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి ఆషాడశుద్ధ ఏకాదశి నాడు జగద్రాక్షణ చింతన యోగనిద్రను ఉపక్రమించిన శ్రీ మహా విష్ణువు తిరిగి కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేలుకొని సర్వమంగళ విగ్రహంతో బ్రహ్మ రుద్ర మహేంద్రద్రి ముక్కోటి దేవతలకు తన దర్శన భాగ్యాన్ని ఈ వైకుంఠ ఏకాదశి నాడు అనుగ్రహిస్తాడు హాలో బ్రాహ్మణ ముహూర్తంలో ముక్కోటి దేవతలు శ్రీమహావిష్ణువును సేవించుకునే సమయం కావడంతో దీనికి ముక్కోటి ఏకాదశి కూడా పేరుంది మధు కైటబుల్ అనే రాక్షసులను సంహరించిన శ్రీమన్నారాయణ వారికి మోక్షం ఇవ్వాలని వారిని ఏకాదశినాడు ఉత్తర ద్వారం నుంచి శ్రీ వైకుంఠానికి రప్పించినట్లుగా పురాణ గాధ ఉత్తర ద్వారం నుంచి మోక్షని ప్రసాదించడం వల్ల ఈ ఏకాదశికి మోక్ష దా ఏకాదశి అనికూడాపేరు.

# ఆసరా పింఛన్లు పెరిగేనా..?

తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులు..వితంతువులు..ఒంటరి మహిళ లు..వికలాంగులు..ఇతరులు ఎంతో మందికి ఆసరాగా నిలిచేవి.ప్రజలు పెన్షన్ కొర కు ఆశగా ఎదురుచూస్తున్నారు.పింఛన్ వస్తే మందు బిళ్ళలకు ఆస్పత్రి ఖర్చుల ని మిత్తం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించింది.ఎంతో కొంత రూపాయ లు చేతికి వచ్చేవి.200 రూపాయల పింఛన్ నుండి 2000 వేలు రూపాయల వరకు పెంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించింది.గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గద్దె నెక్కి 20 00 వేలు రూపాయల పింఛన్ ను 4000 వేలు రూపాయల వరకు అందజేస్తామని రే వంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆనాటి పథకమును చేయూతగా మార్చి గల్లి గల్లిలో ఊ రు వాడ పల్లె పట్నం అని తేడా లేకుండా ప్రచారం చేశారు.ఆ ప్రచారాన్ని ప్రజలు న మ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు.కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి మరి చేయూత పథకం ద్వారా 4000 వేలు రూపాయలు పింఛన్ అందజేస్తారా..లేదావేచి చూడాలి మరి.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీలు నిలబెట్టుకుం ది.ఇప్పటివరకు పింఛన్ పై ఎలాంటి ప్రస్తావన రాలేదు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయింది.ప్రభుత్వం ఇచ్చే చేయూత పథకం కొరకు పింఛన్ దారులు ఎదురు చూస్తున్నారు.పింఛన్ 4000 వేల రూపాయలు ఇస్తారా 2000 వేలు రూపాయలు ఇ స్తారా అని దానిపై ప్రజలు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు.రాష్ట్రంలో రైతులకు రై తుబంధు..రైతు భరోసా కింద 15000 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అనివార్య కారణాలతో గతంలో కొనసాగిన విధముగానే రైతుబంధు డబ్బులు వేశారు.కానీ ఇ ప్పటివరకు రైతులకు రైతుబంధు డబ్బులు పడలేదని బ్యాంకుల చుట్టూ..వ్యవసా య శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.దీంతో ఆసరా పింఛన్ దారులు ఆం దోళనకు గురి అవుతున్నారు.తమ పరిస్థితి కూడా రైతుల లాగే కొనసాగుతుందేమో నని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి ఒక ని ర్ణయానికి రావాలని పింఛన్ దారులు అంటున్నారు.ప్రభుత్వం వెంటనే ప్రకటన చే యాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసారి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం వద్ద భక్తులను నియంత్రించేందుకు సెక్టార్లుగా విభజించడం జరిగిందని తెలిపారు. పదవ తారీకు ఉదయం ఐదు గంటలకు స్వామివారి ఉత్తర ద్వార ద్వార ఉంటుందన్నారు. భద్రాచలం విచ్చేసే భక్తులు భద్రాచల రాముని దర్శించడంతోపాటు మంచి అనుభూతిని కలిగేలా ఏరు పండగను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఏరు అనగా కోయ , తెలుగు భాషలలో నది అని అర్థం వస్తుందని గోదావరి, తాళి పేరు , కిన్నెరసాని పరివాహక ప్రాంతాల్లో సాంప్రదాయాలు కలిసిన ప్రత్యేకమైన సంస్కృతి మన జిల్లాలో ఉందని ఆయన అన్నారు. గిరిజన సాంస్కృతి , స్థానిక సాంప్రదాయాలు , ఉత్పత్తులను అందరికీ తెలియపరచడమే ఏరు పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా గోదావరి ఘాటు వద్ద 9వ తారీకు నుండి 11వ తారీకు వరకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, గిరిజన కళాకారులు, స్థానిక , గిరిజన నృత్య ప్రదర్శనలు అందరూ వీక్షించేలా గోదావరి ఘాట్ వద్ద స్టేజిను రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా కరకట్ట వద్ద 50 స్టాళ్లను ఏర్పాటు చేసి ఆర్గానిక్ నెయ్యి అటవీ ఉత్పత్తులు గిరిజన ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందన్నారు. గోదావరి ఘాట్ వద్ద బోటింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సామాన్యుల సైతం గోదావరిలో బోటింగ్ అనుభూతిని పొందేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోదావరి నది ఒడ్డు పైన ఏర్పాటుచేసిన గుడారాలలో రాత్రి బస పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. ఐటీడీఏ గిరిజన మ్యూజియం ఏర్పాటుకు ఐటీడీయో పిఓ ఎంతగానో కృషి చేశారన్నారు. భద్రాచలం కి వచ్చిన భక్తులు మరియు పర్యాటకులు రాత్రి



బస చేసి మరుసటి రోజు మ్యూజియం, బోజ్జికుప్ప బెండల్ పాడు ట్రాకింగ్ చేసేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి దీవులను చూడాలనుకున్న వారు మన కిన్నెరసాని లో పర్యటించాల్సిందిగా కోరారు. ఈ ఏర్పాట్లు అన్నింటిని మహిళా సమాఖ్య ద్వారా సభ్యులు ఏర్పాటు చేయడం జరిగిందని నీ ద్వారా మహిళా సమాఖ్య అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ఈ రివర్ ఫెస్టివల్ లో పరిమిత సంఖ్యలో అనుమతిస్తున్నామని, మార్చ్ వరకు ఈ రివర్ ఫెస్టివల్ ను కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉత్తర ద్వారదర్శనానికి విచ్చేసే భక్తులు ద్వార దర్శనం అనంతరం భారీ కెట్లు దాటవద్దని ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**



సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతంఅవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో సమావేశంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు, ఇంకనూ 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 9, జనవరి 2025

# రక్త దాన శిబిరం నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ



**భద్రాచలం, సూర్య మేజర్ న్యూస్ ):** రోడ్డు ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా భద్రాచలం ఆర్టీసీ కార్యాలయం లో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ నేపథ్యంలో డిపో మేనేజర్ తిరుపతి, గౌతమి, వెంకన్న,రామకృష్ణ , సహ ఉద్యోగులు రక్త దానం చేశారు. బుధవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి రెడ్ క్రాస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ లయన్ యేగి సూర్యనారాయణ, ఎం జి ఎఫ్ లయన్స్ ప్రెసిడెంట్ సిహెచ్ రామలింగేశ్వర రావు , లయన్ సీతారామి రెడ్డి, పర్యావరణ ప్రేమికులు ప్రముఖ సంఘ సేవకులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు ఎం జె ఎ ఎఫ్ లయన్ ఉమా శంకర్ నాయుడు, లయన్ శ్రీనివాసరాజు, లయన్ న రసింహాచారి, డా,చంద్ర ప్రసాద్, లయన్ కృష్ణ ఆర్టీసీ ఉద్యోగులు తదితరులుపాల్గొన్న ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిది ఏగి సూర్యనారాయణ డిపో మేనేజర్ తిరుపతి లు మాట్లాడుతూ, 31 యూనిట్ల రక్తం ఆర్టీసీ ఉద్యోగులు అందించారని, రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా రెడ్ క్రాస్ తరుపున రక్తదా తకు ప్రశంసా పత్రాన్ని మెమోంటో ని అందచేశారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు





**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలోని వెంకటాపురం గ్రామం లో 20 లక్షల అంచన వ్యయంతో నూతనంగా నిర్మించిన వెంకటాపురం గ్రామపంచాయితీ కార్యాలయం నూతన బిల్డింగ్ ను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం నూతన పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే పాయంకు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని, ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నియోజకవర్గ నాయకులు పోలబోయిన శ్రీవాణి తిరుపతయ్య మండల నాయకులు జలగం కృష్ణ ఎర్ర సురేష్ పునేం బిక్షపతి పోలిబోయిన రామారావు మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పులను జయప్రదం చేయండి : డాక్టర్ మంతెన సత్యనారాయణ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఫిబ్రవరి 7వ తారీకు లక్షలాదిమంది కళాకారుల సమూహంతో ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో నిర్వహించనున్న సాంస్కృతిక కళాజాతర వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మంతెన సత్యనారాయణ మాదిగలకు పిలుపునిచ్చారు. గుండాల మండలం కాచన పల్లిఎస్సీ కాలనీలో మాదిగలను చైతన్యం చేసేందుకు రాష్ట్ర నాయకులు మంతెన వసంతరావు మాదిగ ఆధ్వర్యంలో బుధవారం డప్పు కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. మాదిగల ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల పోరాటం చేసి %శ్రీ% వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎన్నో పోరాటాలు చేసిన నేపథ్యంలో ఇటీవల ఆగస్టు ఒకటో తారీకు నాడు దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ దేశంలోని, రాష్ట్రాలు మాదిగల వర్గీకరణ ను చేసుకోవచ్చుని తీర్పునిచ్చిందని,అట్టి తీర్పును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ కు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. కమిటీలతో కాలపన చేయకుండా వర్గీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7న లక్షల మంది కళాకారులతో డప్పుల చప్పళ్లతో హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో ప్రతి మాదిగ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. గుండాల మండలంలోని అల్లపల్లి లో నిర్వహించిన వేల గొంతులు లక్షల డబ్బులు కార్యక్రమంలో స్థానిక కుల పెద్దలు ఎనగంటి సమ్మయ్య, ఎనగంటి చిన్ననాయుడు, ఎనగంటి భూషణం, మెంతైన యాకోబు మాదిగ, ఎనగంటి రామ్మూర్తి,ఎనగంటి బికారయ్య, ఎనగంటి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కోసం గ్రామసభలు. మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్ బుధవారం తెలిపారు. టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ,అభ్యర్థులను గెలిపించుట కొరకు గ్రామసభలు జరుగుతున్నట్లు తెలిపారు. రోళ్లపాడు, తొమ్మిదివమైలుతండ ,బేతంపూడి ,గోలియా తండ పంచాయతీలు, తిరిగి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కలిసి, గ్రామ సభలు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్, జిల్లా పార్టీ నాయకులు .లక్కినేని సురేందర్ రావు ,పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మె ర్ల.వరప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ.బాలు నాయక్ ,యూత్ మండల అధ్యక్షుడు శివకృష్ణ, ఆయా గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట, సూర్య( మేజర్న్యూస్)–** నేడు అనగా గురువారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేటలో 132/33కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు నేపథ్యంలో 9వ తేదీ ఉదయం 9.30 నుండి 11.30 వరకూ అశ్వారావుపేట, దమ్మపేట, వినాయకపురం, నారంవారిగూడెం 33కెవి ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# యార్లగడ్డ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య జిల్లా నాయకులు దారా యుగంధర్



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల బి ఆర్ ఎస్ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు తండ్రి యార్లగడ్డ సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ధారా యుగంధర్ మృతుడి నివాసానికి వెళ్లి సుబ్బారావు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిచారు కుటుంబ పెద్దను కోల్పోయిన సభ్యులు ధైర్యంగా ఉండాలని యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, రూప రాంబాబు, గుల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన జిఎం కృష్ణయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య బుధవారం నాడు జి.ఎం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణ ీయులందరికీ ప్రేరణ కలిగేలా సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవకు ప్రతీకగా ఈ నూతన క్యాలెండర్ రూపొందించబడిందన్నారు. ఈ క్యాలెండర్ ప్రతి ఒక ఉద్యోగి లో నూతన ఆనందాన్ని నింపుతుందని ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది ఏరియాకు కేటాయించిన బొగ్గు లక్ష్యాలను రక్షణతో సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటుజియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, డిజిఎం (సర్వే) రాంమూర్తి, అంజిరెడ్డి మధుబాబు, దిలీప్ కుమార్, సాయి స్వరూప్ గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి జి.యాదగిరి మరియు జి.యం. ఆఫీసు ఉద్యోగులు పాల్గొన్నారు .

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ సర్పంచ్ కుంజా సూరిబాబు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంజూరు చేసిన 60 వేల రూపాయలు చెక్కును జమేదార్ బంజరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కుంజా సూరిబాబు లబ్ధిదారురాలు పాశం మొత్తముకు బుధవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే దిశలో నిత్యం కృషి చేస్తున్నారని ఈ దిశలోనే నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృషి అమోఘం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాచూరి వెంకట్రావు, తంగేళ్ల విశ్వనాథం, పాశం రాంబాబు, సిద్ధిన వెంకటేష్,వనమా రంగా,జక్కు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ రాణిని అభినందించిన డిఎస్పీ రెహమాన్



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–** ఈ నెల 4 , 5 తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 లో హైజంప్, లాంగ్ జంప్ ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నందు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్, చుంచుపల్లి సర్కిల్ లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ కె .రాణి నందు జరిగిన 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 నందు హైజంప్, లాంగ్ జంప్ , ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నందు పాల్గొని అన్నిట్లల్లో మూడవ స్థానంలో విజేతగా నిలిచారు . కొత్తగూడెం డిఎస్పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ ఈ సందర్భంగా కానిస్టేబుల్ కోడం రాణి ని అభినందించారు . ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి రమణ రెడ్డి, కొత్తగూడెం సబ్ డివిజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బయో మెట్రిక్ విధానం లో డబ్బులు మోసపోయిన మండల వాసి

## అమాయక ప్రజలే లక్ష్యంగా పెట్టుకున్న బయోమెట్రిక్ నిర్వాహకులు



కరక గూడెం, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుడు చందా ప్రసాద్ అవసరం నిమిత్తం కరకగూడెం మండలం కేంద్రంలోని బుధవారం బ్యాంక్ నందు10000 రూపాయలు నగదు కొరకు వెళ్ళగా జనవరి 7 తారీఖు న 6000 వేలు డెబిట్ అయినట్లు గా ఉందని బ్యాంక్ అధికారులు తెలిపారు. ముందు రోజు బయోమెట్రిక్ విధానంలో ఇచ్చే మిని ఏటీఎం దగ్గరకి వెళ్ళడం జరిగిందని ,కానీ బయోమెట్రిక్ క్యాష్ ఇచ్చే వ్యక్తి బ్యాంక్ లిమిట్ ఐపోయాయని చెప్పి రెండు సార్లు వేలిముద్రలు తీసి రిసిప్ట్ ఇవ్వకపోగా 6000 రూపాయలు విత్ డ్రా చేసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు .ఆ విషయం తెలియక ఖాతాదారు బ్యాంక్ వెళ్లి డెబిట్ ఒచర్ రాసి ఇవ్వగా మంగళవారం డబ్బులు విత్ డ్రా అయినట్లుగా తెలిపారు. స్టేట్మెంట్ తీసుకోగా బయోమెట్రిక్ విధానం క్యాష్ పొందే దగ్గర డెబిట్ అయినట్లు గా బ్యాంక్ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఆ బయోమెట్రిక్ క్యాషర్ అందుబాటులో లేకపోవడం పై బ్యాంకు ఖాతాధారు 6000 రూపాయలు మోసపోయినట్లు వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు మండల కేంద్రంలో ఆసరా పెన్షన్ దారులపై చాలా జరుగుతున్నా ఎవరికీ పిర్యాదు చేయాలో తెలియక మోసపోతున్నారు. ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా ఇలాంటి మోసాలకు పోలీసులు అడ్డుకట్ట వేయాలని కోరారు.

# పారా లీగల్ వాలంటరీలకు శిక్షణ తరగతులు ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



కొత్తగూడెం లీగల్ ,సూర్య (మేజర్ న్యూస్ ) -భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పడి జాయిన్ పారా లీగల్ వాలంటరీస్ కు నేషనల్ లీడల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, పారా లీగల్ వాలంటరీలు న్యాయ సేవలలో ఒక ముఖ్యమైన భాగస్వామ్యం వహిస్తూ, సామాజిక బాధ్యతను స్వీకరించి నిరక్షరాస్యులు, నిరుపేదలకు న్యాయసేవలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. న్యాయానికి దూరమైన గ్రామీణులు, పట్టణ ప్రజానీకం న్యాయంపై చైతన్యాన్ని పొందేలా చైతన్య సదస్సులు నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటరీలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీని సత్యనారాయణ, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తమరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు, లీగల్ కౌన్సిలర్లు నాగ ప్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సిడిపిఓ హరి కుమారి, న్యాయవాదులు మారపాక రమేష్ పాల్గొన్నారు. పారా లీగల్ వాలంటరీలకు ఈ శిక్షణ ద్వారా వారు న్యాయ సూత్రాలను సామాజిక విభాగాలకు చేరవేయాలని తెలిపారు.

# దండోరా శ్రీనుకు బిఆర్ అంబేద్కర్ సాహిత్య పురస్కారం

## పాల్వంచ ప్రెస్ క్లబ్ లో శ్రీనును అభినందించిన అభిమానులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ ) : హైదరాబాదులోని సుబ్బయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 5వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచకు చెందిన దండోరా శ్రీనివాస్ కు బి ఆర్ అంబేద్కర్ను రాష్ట్ర కమిటీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ పేరుతో రాష్ట్రంలోని సాహిత్య సాంస్కృతిక రంగాలకు చెందిన వివిధ వ్యక్తులను గుర్తించి గత కొన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ పురస్కారాలను అందజేస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో దండోరా శ్రీను అభిమానులు అంబేద్కర్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో: కాల్వ భాస్కరరావు కొత్తపల్లి సోమయ్య కాల్వ ప్రకాష్ రావు యాకయ్య ఎస్ కే భాష దేవీలాల్ నాయక్ రాజేందర్ గొడ్ల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సైన కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ అజ్గర్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - నిఖార్సైన కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ అజ్గర్ అని, భారతదేశంలో ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో నికార్సైన కమ్యూనిస్టు ఉద్యమ నాయకులను కోల్పోవడం బాధాకరమని వక్తలు అభిప్రాయపడ్డారు. గుండాల మండల కేంద్రంలో బుధవారం జరిగిన కామ్రేడ్ యస్కే అజ్గర్ దశదిన కర్మల కార్యక్రమంలో భాగంగా ఎస్కే ఆజాద్ , ఎస్కే షాహిద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఈసం శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ విలువలేని రాజకీయాలు రాజ్యమేలుతున్నటువంటి తరుణంలో విలువలతో కూడిన నిజాయితీ గల కమ్యూనిస్టు కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని వారిలోటు పూడ్చలేనిదన్నారు. కామ్రేడ్ అజ్గర్ అనేక కష్టాలు నష్టాలు ఎదురైన మొక్కవోని దీక్షతో చివరిదాకా ఆదర్శ కమ్యూనిస్టు గానే జీవించాడని అన్నారు. కొందరు నాయకులు కమ్యూనిస్టులుగా ఉండి అడ్డదారులు తొక్కినా కాని తాను మాత్రం ఆదర్శాల బాటలోని పయనించాడని అన్నారు. అలాంటి నాయకులను ప్రేరణగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, కాంగ్రెస్ నాయకులు ఖదీర్, ఊకే బుచ్చయ్య, ఎండి మహమూద్, గడ్డం శ్రీను, తెల్లం రాజు, బచ్చల లక్ష్మయ్య, గంగాధరి వినయ్, కోరం చిన సమ్మయ్య, రవివర్మ, జగదీష్, ప్రణయ్, నాసిర్, మొక్క నవీన్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయండి జెడ్పి సీఈవో



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ అభివృద్ధికి కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ సీఈవో నాగలక్ష్మి స్థానిక అధికారులకు సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం అవుతున్నాయా లేదా, అయితే ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి అనే అంశంపై చర్చించడం జరిగిందన్నారు. దీంతోపాటు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పనితీరుతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నామన్నారు. మండలంలో పథకాల అమలు ఉద్యోగుల పనితీరు అభినందనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, ఎంపీడీవో బయ్యారపు అశోక్తో పాటు కార్యాలయం అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# తెప్పోత్సవంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

## అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్) - ఈ నెల 9,10వ తారీఖులలో జరగనున్న తెప్పోత్సవం , వైకుంఠ ద్వార దర్శన ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. బుధవారం భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ల వారీగా కేటాయించబడిన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు. అత్యంత వైభవంగా జరగనున్న తెప్పోత్సవం,ఉత్తర ద్వార దర్శన ప్రదేశాలలో విధులు నిర్వర్తించే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. 1300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు , ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణంలో జరిగే ఉత్సవాలకు పోలీసు వారు సందర్భానుసారంగా విధించే ఆంక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన





## స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు

## మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్

అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్)- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రత పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో రోడ్డు ప్రమాదాలు నివారణకు పాటించాల్సిన నిబంధనలను ప్రజలలోకి తీసుకువెళ్తున్నామన్నారు. గత సంవత్సరం దేశవ్యాప్తంగా 5 లక్షల వరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయని అందులో 1.50లక్షల మంది ప్రాణాలను పోగొట్టుకున్నారని అన్నారు. మిగిలిన వారు అంగవైకల్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో 50వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం కూడా సామాజిక రుగ్మత అని అన్నారు. రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు.. రోడ్లను దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకొని స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు - ఎమ్మెల్యే రాఘమయి

**- పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే రాగమయి సుడిగాలి పర్యటన**

**- ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని తెలంగాణ ప్రజల జీవితాల్లో సీఎం రేవంత్ రెడ్డి వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పెనుబల్లి మండలంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. పెనుబల్లి మండలంలోని 22 గ్రామాలలో రూ. 12.71 లక్షలు 45 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్వయంగా అందజేశారు. వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వర రావు, అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన్న నరసింహారావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, షేక్ కరిముల్లా, మండల యూత్ అధ్యక్షులు పాకలపాటి సతీష్, బుక్కా కృష్ణవేణి, గూడూరు మాధవరెడ్డి, బానోతు జగన్, కాక వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, పోతురాజు కిషోర్, పిల్లి నవజీవన్, బాపిరెడ్డి, వంకాయలపాటి పవన్, కర్రి కమలాకర్, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, వంగా దామోదర్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగ నిరంజన్ గౌడ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, కుక్కా తిరుపతిరావు, కావిటి సత్యనారాయణ, అన్నపురెడ్డి శ్రీనివాసులు, ఆళ్ల నరేంద్ర, ఈడ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణతకు బోధన చర్యలు

**- ఉన్నత పాఠశాలలను పరిశీలించిన డీఈవో**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



జిల్లా విద్యాశాఖాధికారి ఈ ఎస్ ఎస్ సోమశేఖర శర్మ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. కొండ్రుపాడు, చింతగూడెం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ఫిజికల్ సైన్స్, గణితం సబ్జెక్ట్ పై ఎక్కువ శ్రద్ధ వహించాలని అధ్యాపకులకు తెలిపారు. వంద శాతం ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**- డి ఎమ్ రాజ్యలక్ష్మి, -రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా సత్తుపల్లి డిపోలో రక్తదాన శిబిరం ఏర్పాటు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రక్తదానం చేయండి ప్రాణదా తలు కండి అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి రక్త దాతలను కోరారు. బుధవారం సత్తుపల్లి డిపో గ్యారేజీ ఆవరణలో రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆర్టీసీ సిబ్బంది, పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయని దానిలో భాగంగా బుధవారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు నుండి వైద్య సిబ్బంది వచ్చి రక్తదాతలు నుండి రక్తాన్ని సేకరించారు. 50 మంది రక్తదానం చేశారు.ఖమ్మం డిసిహెచ్ఎస్ %ఖ%. రాజశేఖర్ గౌడ్ కూడా ఈ రక్త దాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాతలకు పండ్లు, జ్యూసులు అందించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలం

**-ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యేలకు వినతి పత్రం**

**-సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠలావు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మండల పరిధిలో ఆశ వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠలావు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10వ తేదీన స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమాన్ని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఆశాలకు ఫిక్స్ వేతనం కనీసం 18000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశయాలు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియుఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిసామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ రమ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వర రావు, ఆశ వర్కర్ లు సువర్ణ, శారద, ఉదయ్ శ్రీ, జమాయమ్మ రాధ, జయమ్మ, మరియు క్లస్టర్ లీడర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి

**-యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి డిమాండ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురిని పార్టీ నుండి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్ డిమాండ్ చేశారు. వయనాడు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పట్ల బిజెపి మాజీ ఎంపీ రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులపై బిజెపి నాయకుల దాడి చేయడం హేయమైన చర్య అని పసుమర్తి అన్నారు. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేదని మహిళలకు భద్రత కరువైందని పేర్కొన్నారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న రమేష్ బిదురిని పార్టీ నుండి బహిష్కరించి మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాలువలో పడి వృద్ధుడు మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ప్రమాదవశాత్తు కాలువలో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు బహిర్ భూమికని ఎన్ఎస్పి కాలువ వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. ఘటన స్థలానికి వీఎం బంజర్ పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుని ఫిర్యాదుతో ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు అల్పాహారం

**వైరాసూర్యమేజర్ న్యూస్::**



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ ఆర్థిక సహాయంతో వైరాలోని ప్రభుత్వ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ సందర్భంగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ ను అందిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు పిల్లలు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ పరీక్షలు ఉత్తీర్ణత కావాలని ఆయన సూచించారు తల్లిదండ్రులకు కన్న కలలను సహకారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాం బాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్ చింతోజు నాగేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు హెచ్ఎం మాధవరావు ఉపాధ్యాయులు అనితాదేవి చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వియ్యం బంజర పోలీసులు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఐ కే. వెంకటేష్ ఆధ్వర్యంలో వియ్యం బంజర బస్టాండ్ లో స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్, మెసేజ్లకు స్పందించవద్దని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు వివరాలు, ఓటిపిలు తెలియపరచకూడదని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పి అనుమానం కలిగిన ఫోన్ కాల్స్, మెసేజ్లు వస్తే1930 నంబర్ కి డయల్ చేసి సమాచార అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వి. బాబురావు, కానిస్టేబుల్లో బి. పుల్లయ్య, కే సురేష్, ఎన్. శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి సిద్ధం..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి**

**-మల్లేమడుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం లోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. మల్లెమడుగు గ్రామంలో మూడు బ్లాక్ లలో నిర్మిస్తున్న 84 ఇండ్లు, పరిసరాలను కలెక్టర్ తిరిగి క్షుణంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్న చిన్న, చిన్న పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి లోపు అర్హలైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించే వారికి కావలసిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అదేశించారు. మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ లో 29, నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలకు, అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహాశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి: విశిష్ట ఫౌండేషన్




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు** చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు కష్టపడే గుణాన్ని ఇతరులకు సహాయం చేసే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ కోఆర్డినేటర్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. మండలం లోని గన్నవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు విశిష్ట ఫౌండేషన్ వారి సహకా రంతో 30000/- రూపాయల విలువచేసే ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు తీసుకునే ఆలోచనతో పాటుగా ఇతరుల అవస రాలకు ఉపయోగపడే విధంగా కూడా తయారవ్వాలని తద్వారా భవిష్యత్తుకు సమాజానికి ఉప యోగపడిన వారు అవుతారని ఆయన అన్నారు ప్రధా నోపాధ్యాయులు చావ శ్రీనివాసరావు మాట్లాడుతూ దుస్తులు ఇప్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకొని కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులు పాలపర్తి భాస్కర్ ను అభినందిస్తూ విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రుల యొక్క శ్రమను గుర్తించి వారికి సహాయ పడటంతో పాటుగా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేసినారు. ఆదర్శ పాంశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటు వంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సేవా గుణం కన బడుతుందని అన్నారు. ఈ కార్యక్రవ ంలో మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు, వైరా లయన్స్ క్లబ్ జీఎస్టి కోఆర్డి నేటర్ తాడి కొండ రాము, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు డి. రాంబాబు, పాలపర్తి భాస్కర్ చారు గుండ్ల కరుణాకర్. ఏ.కళావతి ఎం.డి రఫీ, విజయ్ కుమార్ సయ్యద్. ఆసిఫ్ పాషా,పి. జయ కుమార్, ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విశిష్ట ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసినారు.

# హెచ్ ఎం పి వీ వైరస్‌తో జర జాగ్రత్త



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 8 :** చైనా నుండి హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యుమో వైరస్) మహమ్మారి గురించి పలు ఎలక్ట్రానిక్ ముద్రిత మీడియా వేదికలలో వార్తలు వస్తున్నాయి. 2025, జనవరి 3న కేంద్ర ఆరోగ్య కుటుంబజి హెచ్ ఎస్ సంక్షేమ మంత్రిత్వ శాఖ , డీ యన్ సీ డీ సీ డైరెక్టర్ ఒక ప్రకటనలో హెచ్ఎంపీవీ గురించి పేర్కొన్నారు. ఇది శీతాకాలంలో సాధారణ జ్వరం,దగ్గు జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాస సంబంధిత వైరస్.ఈ వైరస్ ముందుగా ఊపిరితిత్తులు, శ్వాసనాళాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ ఇన్ఫెక్షన్ శ్వాసకోశ వ్యవస్థ యొక్క కణాలను దెబ్బతీస్తుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగించడంతోపాటు, దగ్గు, జ్వరం ,ఆయాసం,నీరసం అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో, చిన్న పిల్లలు, వృద్ధులలో వేగంగా వ్యాపించి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధికి కారణమవుతుంది .ప్రస్తుతం, తెలంగాణలో హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యుమో వైరస్) కేసులు నమోదు కాలేద్నుప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా, ఆరోగ్య శాఖ కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.చేయవలసినవి:దగ్గు లేదా తుమ్ము సమయంలో మీ నోరు ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్‌తో కప్పుకోవాలి.సబ్బు నీరు లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్‌తో తరచుగా చేతులను శుభ్రం చేయండి.గ ంపులతో కూడిన ప్రదేశాలను నివారించండిబీ ఫ్లూ ప్రభావిత వ్యక్తుల నుండి ఒక చేతి దూరం దూరంగా ఉండండి. జ్వరం, దగ్గు లేదా తుమ్ము ఉంటే ప్రజా ప్రదేశాలకు దూరంగా ఉండండి. ఎక్కువగా నీరు త్రాగండి మరియు పోషకాహార ఆహారం తీసుకోండి. మీరు అనారోగ్యంగా ఉంటే ఇంటిలోనే ఉండండి ఇతరులతో కలవడం తగ్గించండి.సరిగా నిద్రపోవడం అవసరం.చేయకూడని పనులు:చేతులు కలపడం.టిష్యూ పేపర్ రుమాలను పునర్వినియోగించడం .అనా ోగ్యంతో ఉన్న వ్యక్తులతో సమీప సంబంధం కలిగి ఉండడం.కళ్ళు, ముక్కు, నోరు వంటి భాగాలను తరచుగా తాకడం. హ్యూమన్ మెటాప న్యూమో వైరస్పైచ్ యం పీ వీ నివేదికలపై ఆందోళన అవసరం లేదు. రాష్ట్ర ఆరోగ్య శాఖ చైనా నుండి ఉన్న సమాచారం పర్యవేక్షిస్తోంది .ప్రభుత్వ వైద్యాధికారి వి.నవ్యకాంత్ మీడియాతో తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి : సైబర్ క్రైమ్ ఏసీపీ




**ఖమ్మం (సూర్య బ్యూరో):** డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్ అన్నారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కస్తూరి బాగాంధి బాలిక విద్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ..బాధితులను ఆందోళనకు గురిచేయటానికి సైబర్ నేరస్థులు ఒత్తిడి చేస్తారని, చట్టాన్ని అమలు చేసేవారు ఎప్పుడూ డబ్బు డిమాండ్ చేయ ంరని, ఫోన్ కాల్స్ వాట్సాప్ లలో అరెస్ట్ వారెంట్లను జారీ చేయరని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులనుండి వచ్చే సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం కోసం అడిగే వ్యక్తుల కాల్స్, సందేశాలు లేదా ఇమెయిల్స్ లను నమ్మవద్దని అన్నారు. ఎవ ైనా సంప్రదించినట్లయితే, వెంటనే సమాచారాన్ని పంచుకోవద్దని, డబ్బులు చెల్లించవద్దని అన్నారు. ఏదైనా స్కామ్ జరిగినట్లయతే జాతీ య సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా డయల్ 1930 ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు.


# రెండుజిల్లాలస్థాయి పాటల పోటీల కరపత్రం విడుదల చేసిన:-

**-మాజీ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-** -స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ రింగ్ రోడ్డు దగ్గర ఇండోర్ స్టేడియం ఖాళీ స్థలం నం దు రవళి కళా నిలయం చారిటబుల్ ట్రస్ట్ గద్వాల రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 13న జరగనున్న రెండు జిల్లాల స్థాయి పాటల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళను సాధన ద్వారా సృష్టించి ప్రదర్శించే ఒక కళా నైపుణ్యాలుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొ న్నారు. ఇంత మంచి కార్యక్రమం వైరాలో నిర్వహించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గద్వాల రమేష్, మచ్చ రామారావు,రేచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో దుద్దిపూడి గ్రామంలో మహిళలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటే శ్వర్రావు తెలిపారు గెలు పొందిన మహిళలకు మొదటి ప్రైజ్ గా మిక్సీ రెండు ప్రైజ్ గా ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్ మూడో బహుమతిగా అల్యూమినియం రైస్ కుక్కర్ కన్సిలేషన్ బహుమతులు మరియు ముగ్గు వేసిన ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు కలవని ఆయన తెలిపారు ముగ్గుల పోటీలు మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలు జయప్రదం చేయవలసిందిగా ఆయన తెలిపారు పోటీల్లో పాల్గొనదలచిన వారు లయన్ కన్యధారి అనుమాయమ్మ చరవాణి నెంబర్.9963505517 సంప్రదించవలసిందిగా తెలిపారు.

# రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి.....



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు**

**-రైతు బీమా క్లెయిమ్ లు సకాలంలో పూర్తి చేయాలి,-ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి**

**-ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్, క్రాప్ బుకింగ్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని రైతుల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, క్రాప్ బుకింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు భీమా క్రింద వచ్చిన క్లెయిమ్, ఎల్.ఐ.సి. కు సమర్పించిన క్లెయిమ్, చెల్లింపులు ఆలస్యానికి కారణాలు, వాటిని ఎలా సరి చేస్తారు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రైతు బీమా క్రింద 420 దరఖాస్తులు వస్తే వ్యవసాయ శాఖ నుంచి 347 దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించడం జరిగిందని, 311 రైతు కుటుంబాలకు సహాయం క్లెయిమ్ సొమ్ము అందిందని, 36 పురోగతిలో ఉన్నాయని అన్నారు.జిల్లాలో 73 రైతు బీమా దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్ లతో సమన్వయం చేసుకుంటూ డెత్ సర్టిఫికెట్ లు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతు మరణించిన సమయంలో దుఖంతో ఉండే రైతు కుటుంబాన్ని కొంత ఆదుకునే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తుందని, నిర్ణిత సమయంలో రైతులకు తప్పనిసరిగా చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. వ్యవసాయ అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, రైతులు అందించిన దరఖాస్తులలో ఏవైనా డాక్యుమెంట్ లేకపోతే మనమే వాటిని సమకూర్చే మార్గం తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో క్లస్టర్ లలో పెండింగ్ రైతు భీమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి వచ్చే సమావేశం నాటికి పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పని చేయాలని, రైతులతో సంబంధాలు పెంచుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పనితీరు మెరుగుపరిచేందుకు మండల వ్యవసాయ అధికారులు సహకారం అందించాలని అన్నారు. క్రాప్ బుకింగ్ సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట అధికంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎక్కడైనా తప్పుడు ప్రచారాలు వస్తే వెంటనే దానిని ఖండిస్తూ సంబంధిత అధికారులు వివరణ జారీ చేయాలని అన్నారు.జిల్లాలోని పెద్ద రైతులను, స్థానిక నాయకుల ను గుర్తించి వారికి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని అన్నారు. గత సమావేశంలో ప్రతి క్లస్టర్ కు 10 ఎకరాల ఆయిల్ పామ్ సాగు డిడి కట్టించాలని లక్ష్యం నిర్దేశించామని, దాని ప్రగతిపై కలెక్టర్ చర్చించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తదుపరి సమావేశం నాటికి క్లస్టర్ పరిధిలో నూతనంగా 25 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా డీడీలు కట్టించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మిర్చి ధరలు తగ్గిన నేపథ్యంలో ఆ పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో చేపట్టిన క్రాప్ బుకింగ్, రైతు బీమా, ఆయిల్ పామ్ పంట సాగు బుకింగ్ పక్కగా జరగాలని అన్నారు. జనవరి నెలలో మన జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాలలో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో సన్న రకం వడ్లకు బోనస్ విజయవంతంగా అందించేందుకు కృషి చేసిన వ్యవసాయ విస్తరణ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సీజన్ లో పక్కాగా దాన్యం కొనుగోలు జరిగిందని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సిబ్బందిపై ఉన్న నమ్మకంతోనే కొత్త కొత్త కార్యక్రమాలు చేస్తూ రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధి కారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చదువుకోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది .....




**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి**

**-ఎన్ఆర్ఐ, సహారా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్ లు, సైకిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సహారా మినిస్టరీ, తానా పౌండేషన్ సహకారంతో డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే 8 ల్యాప్‌టాప్‌లు, 4 సైకిల్స్, ద్వివాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రఘునాధపాలెం కేజీబీవి విద్యార్థులకు అవస రమైన 20వేల రూపాయిలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. ఖమ్మం అంటే సేవకు ప్రతిరూపంగా దాతలు ముందుకు వస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను, జిల్లాను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు తాము ఎదుగుతూ, తోటి వారికి చేయతనిచ్చే గొప్ప మనసు కలవారని ఇలాంటి జిల్లాల్లో కలెక్టర్ గా పని చేయడం తనకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.విద్యార్థులు మనతోపాటు మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు.అవకాశాలను అందిప ుచ్చుకొని ఆయుధాలుగా మలుచుకుని అద్భుతాలను సాధించే దిశగా విద్యార్థులు ప్రయాణించాలని ఆకాంక్షించారు.సహారా మినిస్ట్రీస్, ఎన్ ఆర్ఐ ఫౌండేషన్, తానా ఫౌండేషన్, రోటరీ వంటి సంస్థలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నాయని వారు అందించే సహాయ ాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను చేదించేలా కష్టపడి మంచి జీవితంలోకి అడుగు పెట్టాలని కలెక్టర్ అన్నారు.విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని సంస్థలు అందించే లాప్ టాప్ లను జీవితపు పురోగమనానికి ఉపయోగించుకోవాలని సూచించారు. సహారా మినిస్ట్రీస్ అధ్యక్షులు లాల్ బహుదూర్ శాస్త్రి మాట్లాడుతూ విదేశాలలో సేవలందిస్తున్న సంస్థలు స్థానికంగా తమ సంస్థ కలిసి పని చేయడం ఈ ప్రాంత విద్యార్థులకు కలిసి వచ్చే అంశమని దాతలు అందించే సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, మునుకుంట్ల సుబ్బారావు, మానసిక శిక్షకులు రాణా ప్రతాప్ నున్న కృష్ణప్రియ, తుళ్లూరి నిర్మల, దొడ్డపనేని కృష్ణారావు, వాసిరెడ్డి అర్జున రావు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం వద్ద ధర్నా

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణిబుధవారం నాడు ఇల్లందులో జెకె సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ధర్నా కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐ కి చెల్లించవలసిన డబ్బులను తక్షణమే జమ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డు లను ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే



వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మి కులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్ , సెమిస్కిల్డ్ , హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని తదితర సమస్యల సాధన కోసం ఈనెల 09తేదీ న ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయం వద్ద ధర్నాలలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఎం.శ్రీనివాస్,పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్, గంగా, జమున, లీలావతి, కనకతార, ఎల్లమ్మ, సైదా తదితరులు పాల్గొన్నారు.

# రస బసగా మారిన ఇల్లందు మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు సమావేశం

## - అధికారులపై ధ్వజమెత్తిన వీధి వ్యాపారులు

## -అందరికీ అవకాశం ఇస్తామని అధికారులు చెప్పడంతో శాంతించిన వ్యాపారులు





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు లో రూ 10 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు కార్యక్రమం రస బసగా మారింది. మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న సుమారు 98 గదులను వ్యాపారులకు అద్దెకు ఇవ్వాలని నిర్ణయించుకున్న పాలకవర్గం ఈ మేరకు మార్కెట్ ఆవరణలో బుధవారం గదుల కేటాయింపు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అంతకుముందు తయారుచేసిన లిస్ట్ ను మున్సిపల్ మేనేజర్ అంకుషావలి చదివిన అనంతరం ఒక్కసారిగా వ్యాపారులు అధికా రులపై ధ్వజమెత్తారు. మేము గత 50 ఏళ్లకు పైగా పాత మార్కెట్లో వ్యాపారాలు నిర్వహించామని, అయితే లిస్టులో తమ పేరు చదవ లేదని ఒక్కసారిగా పెద్ద ఎత్తున విరుచుకబడ్డారు. అనంతరం చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ లిస్టు ఇంకా పూర్తి కాలేదని, గతంలో ఎవరెవరు వ్యాపారాలు చేశారో అందరికీ న్యాయం చేస్తామని, మరో లిస్టు తయారుచేసి అందరి పేర్లు వచ్చేలా చూసి అనంతరం లాటరీ నిర్వహిస్తామని చెప్పడంతో వ్యాపారులు కొంత మేరకు శాంతించారు. లిస్టులో ఇంకా కొంతమందిని పేర్లు యాడ్ చేసి విచారించిన అనంతరం లాటరీ నిర్వహిస్తామని చైర్మన్ చెప్పారు. గత మున్సిపల్ పాలకవర్గం ఈ మోడల్ మార్కెట్ ను ప్రభుత్వం చే మంజూరు చేయించారు. అయితే నిధుల మంజూరు ఆలస్యం కావడంతో ప్రస్తుతం ఉన్న పాలకవర్గం పూర్తి చేయగలిగింది. కాంట్రాక్టర్కు సకాలంలో బిల్లులు అందక అలస్యమైంది. ఈ సాకుతో నిర్మాణాన్ని పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుండడంతో చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు తన పాలకవర్గం సహాయంతో సంబంధిత అధికారులను మెప్పించి కొన్ని నిధులను తీసుకురాగలిగారు. ఈ విధంగా ఎట్టకేలకు మోడల్ మార్కెట్ పూర్తి అయ్యి త్వరలోనే వ్యాపారాలు నిర్వహించేందుకు అధికారులు, మున్సిపల్ పాలకవర్గం నడుం బిగించింది.

# అపార్ కార్డు తప్పనిసరిగా ప్రతీ విద్యార్థికి జెనరేట్ చేయాలి

## -జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).- పాఠశాలలలోని ప్రతి విద్యార్థికి అపారు కార్డును జనరేట్ చేయాలని ఉపాధ్యాయులకు అధ్యాపకులకు ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లందు మండలం లోని ప్రభుత్వ ప్రవేట్ అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సుభాష్ నగర్ ఉన్నత పాఠశాల లో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరరావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రతీ విద్యార్థికి అపార్ కార్డు జనరేట్ చేయాలనీ, ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే మండలం లో ఉన్న స్ట్రాంగ్ టీచర్ లను లేదా ఎం ఐ ఎస్ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అపార్ లో ప్రైవేట్ పాఠశాలలు,వెల్ఫేర్ పాఠశాలలు వెనుకబడి ఉన్నాయని, వెంటనే వారు అపార్ మొదలు పెట్టి రాబోయే 3 రోజుల్లో పూర్తి చేయాలని వారు ఆదేశించారు. అప్పారావు కార్డు కార్డులో పొందుపరచబడిన క్రమసంఖ్య ఉద్యోగం పొందే సందర్భంలోనూ ఈ నెంబరు జత చేయబడి ఉంటుందని ఈ నెంబర్ ద్వారా చదివిన



చదువులో తన పరిస్థితి విద్యా గ్రాఫ్ ఎలా ఉందో తెలుసుకోవచ్చని వారన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి చేరిన మొదటి తరగతి నుండి తేదీ నుండి చదువు పూర్తయి ఉద్యోగం పొందేటప్పుడు సైతం ఈ నెంబర్ను దరఖాస్తుకు జత చేయవలసి ఉంటుందని వారు తెలిపారు. దీంతో విద్యార్థి నడవడిక చదువు పరిస్థితి తెలుసుకోవచ్చని అపారు కార్డు నెంబరు ఏ క్లాస్ కి వెళ్ళినప్పటికీ ఆ నెంబర్ ను పొందుపరచ వలసి ఉంటుందని వారు తెలిపారు. మొదటగా ఈ అప్పారావు కార్డును పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి స్వామి, కాంగ్రెస్ ప్రధానోపాధ్యాయులు, మండల స్ట్రాంగ్ టీచర్లు, ఎంఐ ఎస్, సీసీఓ, సి ఆర్ పి లు మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

## -కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి

## -నూతన కానిస్టేబుల్ అభ్యర్థులకు పోస్టింగ్ లు



లక్ష్మీదేవిపల్లి ,సూర్య(మేజర్ న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీసు కాని స్టేబుల్ రిక్రూట్ మెంట్ లో సెలెక్ట్ అయ్యిన అభ్యర్థులు , ఇటీవల తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని , 168 మంది పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో చాతకొండలోని 6వ బెటాలియన్ లో బుధవారం రిపోర్టు చేయడం జరిగింది. నూతన కానిస్టేబుల్ అభ్యర్థులకు కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి విధి, విధానాల గురించి తెలియజేసి, విధి నిర్వహణలో నిజాయితీ గా ఉంటూ ఎటువంటి కరెప్షన్ కు తావు లేకుండా , ప్రజా సేవ చేసుకుంటూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. నూతన కానిస్టేబుల్ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు , హెచ్.అబ్దుల్ రషీద్ , ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై ఆక్రమణ తొలగింపు








సూర్య ప్రతినిధి ఖమ్మం

స్థానిక డి ఆర్ డి ఓ ఆఫీస్ నుంచి మయూరి సెంటర్ వరకు ప్రధాన రహదారిలో రోడ్డుని ఆక్రమించి కట్టిన ర్యాంపులు , దిమ్మెలు, హోర్డింగులు, బోర్డులు చికెన్ షాపులు, నూడిల్స్ పాయింట్స్ ,డబ్బా కొట్లని, రోడ్డుమీద వేసినటువంటి రేకులని టౌన్ ప్లానింగ్ అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి బుధవారం జెసిబి ల తో తొలగించారు. కార్యక్రమంలో ఏసీపీ టౌన్ ప్లానింగ్ కూతురు వసుంధర, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్ కొనివ్వలేదని బాలుడు సూసైడ్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... మోటార్ బైక్ కొనివ్వలేదని సాగబోయిన ఆనంద్ (17) బాలుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామానికి చెందిన మృతుడు సాగబోయిన ఆనంద్ తల్లిదండ్రులు చనిపోవడంతో తాత నానమ్మల వద్ద ఉంటున్నాడు. రెండు సంవత్సరాలుగా మోటార్ సైకిల్ కొనివ్వ మంటే కొని ఇవ్వలేదని సూసైడ్ నోట్ రాసి మనస్థాపంతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాత్రి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కె వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# క్రమశిక్షణకు మారుపేరు మడుపల్లి భాస్కర్ గౌడ్......

**-ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క.**

**-భట్టి విక్రమార్క దంపతుల ఫోటోతో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ .......**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినీల ఫోటోలతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మధిర కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి ట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా ఉంటూ ప్రతిక్షణం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ తన కుటుంబం పై అభిమానంతో మడుపల్లి భాస్కర్ గౌడ్ క్యాలెండర్ ముద్రించారని అన్నారు. భాస్కర్ గుండెల్లో కుటుంబం పై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరుస్తూ క్యాలెండర్ ముద్రించటం చాలా గొప్ప విషయమని కొనియాడుతూ అభినందించారు.అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, చింతకాని మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల అలవాల జనార్ధన్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు చింతకాని మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమూర్తి రామకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు పాష మాజీ ఎంపీటీసీలు బొర్రా ప్రసాద్ ఓర్స్ వీరభద్రం కాంగ్రెస్ నాయకులు తిరుపతి గోవిందరావు కొర్లపాటి అంజి అబ్దుల్ మజీద్ చింతకాని మండల అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు చింతకాని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నుండి పుప్పాల నాగరాజు బహిష్కరణ

**-పుప్పాల నాగరాజుకు ఎస్ఎఫ్ఐకు ఎలాంటి సంబంధం లేదు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



ఎస్ఎఫ్ఐ నుండి పుప్పాల నాగరాజు బహిష్కరించామని, పుప్పాల నాగరాజుకు ఎస్ఎఫ్ఐకు ఎలాంటి సంబంధం లేదని బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా పుప్పాల నాగరాజు అనే వ్యక్తి గతంలో ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసిన పరిచయాలతో వైరా నియోజకవర్గ కేంద్రంగా పలువురి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని, ఎస్ఎఫ్ఐ సంఘం పేరుతో పుప్పాల నాగరాజు ఎవరి వద్దకు వచ్చినా స్పందించవద్దని అతనికి ఎస్ఎఫ్ఐ సంఘానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయిశేషు, వైరా డివిజన్ ఇంచార్జ్ దొంతబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేయండి...

**-ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి..ఎక్కే.ఖాసీం డిమాండ్**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎక్కే.ఖాసిం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఇన్చార్జి తశీల్దార్ రాముకి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఖాసీం మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని ఇచ్చిన హామీలు నిరవేర్చకుండా మోసం చేశారంటూ ప్రచారం చేసిన మీరు మాత్రం రైతులకు న్యాయం ఎక్కడ చేసారని ఎద్దేవా చేశారు.ఒకే సారి రెండు లక్షల రుణమాఫీ అందరికి చేయకుండ చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని,రెండు లక్షల పై బడి వున్న మొత్తాన్ని చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని పలుమార్లు చెప్పిన ముఖ్యమంత్రి,మంత్రులు 80శాతం మంది పై మొత్తాన్ని చెల్లించారని వెంటనే వివరాలు సేకరించి రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాటినుండి రేషన్ కార్డులు ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని,అంతే కాకుండా మూడు ఏళ్ల నుండి కొత్త పింఛన్లు మంజూరు చేయకుండ జాప్యం చేసారని,కాంగ్రెస్




ప్రభుత్వం ఒక ఏడాది పూర్తి ఐనప్పటికి రేషన్ కార్డులు,పింఛన్లు మంజూరు చేయక పోవడం బాదకరమనియన్నారు.ప్రజ్లను మోసం చేసి అధికారం దక్కించుకోవడం కోసం ఆచరణకు సాధ్యంగానికి అనేక వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అమలు చేయడంలోనే అనేక కొర్రీలు పెడుతుంది అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేది ఎప్పుడని ప్రశ్నించారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరు రైతులను మోసం చేసిందని ధరణిని రద్దుచేసి భూ భారతితో రైతులకు న్యాయం చేస్తామని చెప్పిన మీరు కొత్త విధానం మొదలు పెట్టలేదని నిలదీశారు.రైతు భరోసా ఎకరాకు15వేలు, భూమి లేని పేదలకు ఏడాదికి 12వేలు ఎకౌంట్లో వేయాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి పఠాన్ ఖాసీంఖాన్ నాయకులు కుమ్మరి గరటయ్య చల్లా ఉపేందర్, బంటు లచ్చన్న జరపల లాలు అరుణోదయ నాగేశ్వరావు షేక్ సిద్దు దాసరి కోటమ్మ చక్కల బూడిదమ్మ ధరావత్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన ఎంపీడీవో



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

ఇందిరమ్మ ఇళ్ల సర్వే కామేపల్లి మండలంలో కొనసాగుతుంది. ప్రజా పాలన దరఖాస్తుల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు. రుక్కితండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేని ఎంపీడీవో జి రవీందర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలను సలహాలను తెలియజేశారు. వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్. పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కామేపల్లి యువకులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవా కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి మండలాలకు చెందిన యువకులు ఎంతో ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుసుమ నాగరాజు టీం లీడర్ ఆధ్వర్యంలో 10 మంది యువకులు వారం రోజులపాటు తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్న వయసులో భక్తి భావం నెలకొనడంతో మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రాము, నల్లమోతు రంగారావు, కిరణ్ నాయక్, సతీష్ కుమార్,పోట్లకాయల హుస్సేన్(బాలాజీ), కుసుమ, శ్రీనివాస్,శ్రావణ్, లక్ష్మా, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన చంద్రుపట్ల యువత

**కల్లూరు జనవరి8(సూర్య న్యూస్):**





సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సమక్షంలో బుధవారం చంద్రుపట్ల గ్రామానికి చెందిన యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,మాజీ వార్డు సభ్యులు తిప్పారెడ్డి రామనరసింహారావు,సీనియర్ నాయకులు రాయి నాగేశ్వరరావు, చప్పిడి నరసింహారావు, ఆముదాల శ్రీను ,పరిగడుపు బాబురావు,పాగా బాబురావు, బర్రె భారతి రాజా, లింగనబోయిన నాగేశ్వరరావు, దుగ్గిరాల సీతారాములు, నెల్లూరు జగదీష్, తిప్పారెడ్డి నరేంద్ర , చిత్రాల వెంకటరాజు, గోసు కృష్ణారావు, చిపు శ్రీను, లింగనబోయిన ఆంజనేయులు, శీలం శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలోప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు మాగంటి ప్రభాకర్ ,పరిగడుపు శివ ,మలుగుమటి వెంకటేశ్వర్లు, నాగబత్తిని జయరాజ్, వేము జయకర్ ,జినుగు బాబురావు, వేము విక్రమ్, కోలా బాబు, వేము ప్రభాకర్, చీపు ప్రసాదు, వేము ప్రకాష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థనికల్లో నూటికి నూరు శాతం విజయాలు సాధించాలని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బి.జే.పి నాయకులు

## -బి.జే.పి నాయకులు పోలీసుల మధ్య తోపులాట,-బి.జే.పి నాయకుల అరెస్టు,టూటౌన్ కు తరలింపు





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి నిరసనగా ఖమ్మం నగరం లో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీ గా బయలు దేరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించగా మయూరి సెంటర్ లోపోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు బిజెపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. బిజెపి నాయకులు కాంగ్రెస్ దిష్టిబొ మ్మను దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకొని బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి బిజెపి నాయకుల తలలు పగలగొట్టి రక్తం వచ్చే విధంగా కొట్టిన కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని అనటానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన నేటి వరకు ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తున్నటువంటి సందర్భంలో ప్రజల దృష్టిని మరల్చడానికే ఇటువంటి భౌతిక దాడులకు కాంగ్రెస్ పార్టీ పూనుకుంటుందని ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదని ఇటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, ఇటువంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో ఇవే చివరి సంఘటన కావాలని మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈదుల వీరభద్రం, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలు మరి వెంకట్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు తాజనోత్ భద్రం, జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ నారాయణ యాదవ్, వీరవల్లి రాజేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, ఖమ్మం 3 టౌన్ ప్రధాన కార్యదర్శిలు అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, నాయకులు వల్లాల రమేష్, కొప్పు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# 24 గంటల్లో బంగారం దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్

## - చేసిన తిరుమలాయపాలెం పోలీసులు బంగారం స్వాధీనం



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
తిరుమలాయపాలెం మండ లం బచ్చోడు గ్రామంలో సోమవారం నాడు నందిపాటి రామకృష్ణ ఇంట్లో ఒక తులం బంగారపు చెవి దిద్దులు, మరియు మాటీలు, 18 తులాల వెండి పట్టీలు దొంగిలించబడ్డాయి. బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కూచిపూడి జగదీష్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసే క్రమంలో అనుమా నితుడు పడిశాల సలీం S/o ముత్తయ్య, పాలేరు గ్రామం కుస ుమంచి మండలం వాసి విచారించగా నేరం చేసినట్టు ఒప్పుకున్నాడు దొంగలి ంచబడిన బంగారు, వెండి వస్తువులు స్వాధీన పరుచుకుని నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచడమైనది.

# కలుషిత నీరు త్రాగి 30 మందికి అస్వస్థత



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 8 :
మండల పరిది రఘునాథ గూడెం గ్రామంలో బుధ వారం కలుషిత నీరు తాగి 15 మంది అస్వస్థతకు గురైనారు. గ్రామంలోని బోర్ పంపు నుండి నీరు త్రాగగా, అట్టి త్రాగున నీటి వలన 15 మందికి వాంతులు, విరోచనాలు అవుతుండటం విశేషం విషయం తెలిసిన వెంటనే చెన్నూరు లోని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిణి తపస్సుమ్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి అస్వస్థతకు గురైన వ్యక్తులకు చికిత్స నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు రఘునాథగూడెంలోనే వైద్య శిబిరం నిర్వహిస్తామని తపస్సుమ్ తెలిపారు. కలుషిత నీరు తాగటం వలన వాంతులు విరోచనాలు అయినాయని, ఎవరికి ఎటువంటి ప్రమాదం లేదని ఆమె తెలిపారు.

# వాసవి క్లబ్ కపుల్స్ నూతన కమిటీ ఎన్నిక....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....
మండలంలోని నాయకన్ గూడెం వాసవి క్లబ్ కపుల్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. బుధవారం నేలకొండపల్లి వాసవి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం కపుల్స్ వాసవి క్లబ్ కమిటీ అధ్యక్షునిగా వరగాని లక్ష్మీనారాయణ క్లబ్ సెక్రటరీగా కొండ సతీష్ బాబు కోశాధికారిగా కారం శెట్టి లక్ష్మీనారాయణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవసరమైన సహాయం అందజేస్తుందని అనేక సేవా కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు జిల్లా మాజీ వాసవి క్లబ్ గవర్నర్ జిల్లా జగన్మోహన్ రావు జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మాసెట్టి




వరప్రసాద్ జిల్లా వాసవి క్లబ్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా రీజినల్ చైర్మన్ లు కొత్త రమేష్ మరియు తెల్లాకుల అశోక్ జిల్లా వాసవి క్లబ్ నాయకులు జిల్లా వాసవి క్లబ్ నాయకులు బూర్లే వేలాద్రి నరసింహారావు కందిబండ జయప్రకాష్ కారం శెట్టి వెంకటేశ్వరరావు బచ్చు అంజిబాబు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఓలేటి బాబురావు రీజనల్ చైర్మన్ కందిబండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...




భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సర విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో చేపల పెంపకం మరియు ఉత్పత్తి యూనిట్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.దీనిలో భాగంగా తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో నెల్లూరి శేషగిరి అనే రైతు సాగు చేస్తున్న వివిధ రకాల మిర్చి హైబ్రిడ్లను,టమాట హైబ్రిడ్లను మరియు బొప్పాయి పంట సాగు విధానాలను రైతులతో మాట్లాడారు.దీనిలో భాగంగా మిర్చిని ఆశించే తెగుళ్లు మరియు పురుగులు అయిన జెమిని వైరస్, కాయకుళ్ళు మరియు నల్ల తామర పురుగులను గమనించి వాటికి యాజమాన్య పద్ధతులు గురించి మాట్లాడడం జరిగింది జరిగింది. అందులో భాగంగా టమాటో లోని వివిధ తెగుళ్లు మరియు పురుగులను మరియు మార్కెట్ కు అనుగుణంగా పంటలను సాగు చేయటం గురించి మెళకువలను తెలుసుకోవడం జరిగింది.బొప్పాయిలో మల్చింగ్ మరియు బిందు సేద్యపద్ధతుల గురించి వాటి ఖర్చు వివరాల గురించి తెలుసుకున్నారు.తరువాత విద్యార్థులు రఘునాథపాలెం చెరుకూరి గ్రామం లో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్న తీగజాతి కూరగాయలు క్యాబేజీ,కాలీఫ్లవర్,బ్రకోలీ సాగు విధానాల్లోని మెళకువలను రైతులతో చర్చించడం జరిగింది. వ్యవసాయ విద్యార్థులు సూర్య త%శీ%డ గ్రామం లో రైతులు సాగు చేస్తున్న వివిధ కూరగాయల పెంపకం లో యజమాన్య పద్ధతులను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్శనలో కళాశాల అసోసియేట్ డీన్ డా.హేమంత్ కుమార్,కళాశాల బోధన సిబ్బంధి డా.నాగాంజలి,డా.మధుసూధన్ రెడ్డి,డా.రామ్ ప్రసాద్,డా.రెడ్డి ప్రియ,డా.దీపక్ రెడ్డి,డా.శిరీష,కూసుమంచి వ్యవసాయ అధికారి వాణి ,వ్యవసాయ విస్తారణ అధికారి రవీందర్,ఆదర్శ రైతు శేషగిరి, రాణా ప్రతాప్ , రామారావు,వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా జైలును సందర్శించిన ఎంపీజే బృందం




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
జిల్లా జైలులో జైల్ సూపరిండెంట్ శ్రీధర్ ను ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎంపీజే క్యాలెండర్ ను అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమం లో జైలర్ లక్ష్మీనారాయణ, ఎంపీజే కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శులు ఎండి రజబల్లి ఎస్డి రఫీక్ సభ్యులు షేక్ సొందు సాహెబ్ హుస్సేన్ మియా తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని దగ్గర ఎవరైనా సమానమే

**ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవముల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

**అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు...**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు... కలెక్టర్ జితేష్ వి పాటిల్...**



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–** భగవంతుని దగ్గర అందరు సమానమేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం భద్రాచలంలో పర్యటించిన కలెక్టర్ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవములఏర్పాట్లను ఆయన పరిశీలించారు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 10వ తేదీ ఉదయం 3 గంటలవరకు ఉద్యోగులు అంకితభవముతో పనిచేయాలని, అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వద్దని, అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను హెచ్చరించారు.. భద్రాచలంలో మిథిలా స్టేడియం ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు విధులు కేటాయించబడిన వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు పదో తేదీ ఉదయం విధులలో చేరుకొని భక్తులు, వీఐపీలు, వీవీఐపీలు వారి సెక్టార్లలో కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, భగవంతుని దగ్గర ఎవరైనా సమానమేనని ఎటువంటి సంఘటనలు కు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలనిసూచించారు.. ముఖ్యంగా తొమ్మిదవ తారీకు సాయంత్రం తెప్పోత్సవం 10 వ తారీకు ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుం అధిక అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు..అలాగే అధికారులకు ఆర్డిఓ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఈ ఏడాది ఏరు (రివర్) ఫెస్టివల్ ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కార్యక్రమం రూపొందించడం జరిగిందని 9, 10, 11 తేదీలలో సాయంత్రం గిరిజనులకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అలాగే ఆదివాసి గిరిజన వంటకాలు, గోదావరిలో బోట్ సౌకర్యం, ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం పర్యాటకుల కోసం ప్రత్యేకంగా గోదావరి పక్కన ప్రత్యేక క్యాంపెయింగ్ ఏర్పాటు చేశామని, ఈ మూడు రోజులే కాకుండ ప్రతిరోజు నిర్వహించి మార్చి వరకు కొనసాగించేలా చేస్తున్నామని అన్నారు. రివర్ ఫెస్టివల్ లో ఆదివాసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళల ద్వారా ఆదివాసి వంటకాలు, ఇతర కళాఖండాలు ఆదివాసి కల్చర్ కు సంబంధించిన వస్తువులు అమ్ముకొని వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు రివర్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులకు అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ అన్ని శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి పథకం అమలు కొరకు సిఐటియు పోరాటంలో కలిసి రండి..

**మంద నరసింహారావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుల చిరకాల కోరిక నెరవేర్చాలని సొంతింటి పథకం సింగరేణిలో అమలు చేయాలని సిఐటియు పోరాటంలో కలిసి రావాలని కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పిలుపునిచ్చారు. ఈరోజు బుధవారం ఆర్ సి హెచ్ పి లో పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు కంపెనీ క్వార్టర్ ఇచ్చినందుకు అతని సర్వీస్ మొత్తం టాక్స్ రికవరీ చేస్తున్నారని ఇంతకాలం టాక్స్ చెల్లించినందుకు సింగరేణి యాజమాన్యం కార్మికుడికి కంపెనీ క్వార్టర్ సొంతం చేయాలని పేర్కొన్నారు. గెలిచిన ప్రాత్రించే సంఘాలు ఏఐటీయూసీ ఐ ఎన్ టి సి నాయకులను కార్మికులు సొంతింటి కల పోరాటంలో కలిసి వచ్చే విధంగా కార్మికులు ప్రశ్నించాలని అన్నారు. గుర్తింపు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సాధించుటకు ఏమి కృషి చేస్తున్నారని అడగాలని అన్నారు. కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ రియంబర్స్ మెంట్ అధికారులకు అమలవుతుంటే గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు ఏమాత్రం కార్మికుల పక్షాన మాట్లాడాక పోవడం విడ్డూరం గా ఉందని పేర్కొన్నారు. మారు పేర్ల సమస్యలు, విజిలెన్స్ కేసులతో కార్మికులు, డిపెండెంట్స్ ఇబ్బంది పెడుతూ వుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం లేవని అన్నారు. ఈ సమస్యలపై సిఐటియు సుధీర్ఘంగా ఆందోళన, పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, గడల నరసింహారావు, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్ర వ్యవస్థలో తూగుతున్న నేషనల్ హైవే అధికారులు





**వాహనదారుల ప్రాణాలు అంటే లెక్క లేవా..?**

**మూడు సంవత్సరాలుగా వెలగని జాతీయ రహదారి సెంట్రల్ లైటింగ్**

**నిత్య ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి**






**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి అధికారులు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు పటిష్ట చర్యలు చేపట్టడం, వాహనాలు ప్రమాదాలు గురికాకుండా చూసుకోవాల్సిన అధికారులు నిద్ర వ్యవస్థలో ఉంటూ వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఐదు సంవత్సరాల క్రితం విజయవాడ నుంచి జగదల్పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశారు. ఈ జాతీయ రహదారి గ్రామాల మధ్య నుంచి వెళు న్న సమయంలో రహదారికి సెంట్రల్ డివైడర్లు, సెంటర్ లైటింగ్ ను ఏర్పాటు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా జాతీయ రహదారి ప్రారంభోత్సవం తర్వాత ఒక్క సంవత్సరం కూడా సెంటర్ లైటింగ్ సరిగ్గా వెలిగిన పాపాన పోలేదు. దీంతో రాత్రి సమయాల్లో లైట్లు లేకపోవడంతో వాహనదారులు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా చంద్రుగొండ మండలం లోని మద్దుకూరు, అయ్యన్నపాలెం, చంద్రుగొండ ప్రధాన సెంటర్, తిప్పనపల్లి, వద్ద భారీ మూల మలుపులు ఉండటంతో ఆ ప్రాంతాలు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయి. అయినా కూడా జాతీయ రహదారి అధికారులు తమకేమీ పట్టనట్లు నిద్ర మత్తును నటిస్తున్నారు. ఇదే విషయమై పలు సందర్భాల్లో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్, జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా అవేమీ తమకు పట్టనట్లుగా నిమ్మకు నీరు నీరేత్తినట్టు వ్యవహరిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని పలు సందర్భాల్లో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, బిఆర్ఎస్, టిడిపి, నేతలు సైతం నిరసనలు, రాస్తారోకోలు, చేపట్టినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో మండల ప్రజలు, వాహనదారుల, ప్రాణాలు అంటే జాతీ రహదారి అధికారులకు లెక్కలేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సెంటర్ లైటింగ్ తక్షణమే ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని మండల ప్రజలు, వాహనదారులు, డిమాండ్ చేస్తున్నారు..

**నేషనల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి : ఎస్కే ఉమర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**




ప్రజల ప్రాణాలు, వాహనదారుల భద్రత అన్నది జాతీయ రహదారి అధికారులకు పట్టింపు లేకుండా పోయింది.. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న జాతీయ రహదారుల అధికారులు తమనెవరు ప్రశ్నించారనే విధంగా తమ వీధులను తూతూ మంత్రంగా నిర్వహిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. దీంతో రహదారిపై పర్యవేక్షణ కొరవడి నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో విడతల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

**జాతీయ రహదారి అధికారులపై చర్యలు తీసుకోవాలి : మేడా మోహన్ రావు బిఆర్ఎస్**



నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో నిత్యం జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో కొంతమంది ప్రాణాలు కోల్పోగా మరి కొంతమంది శాశ్వతంగా అంగవైకల్యానికి గురవుతున్నారు. అయినా కూడా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకొని సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

# ఫాతిమా షేక్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ పట్ల హర్షం

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకుబ్ పాషా**



కొత్తగూడెం టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)- ఆధునిక భారత దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త “ఫాతిమా షేక్” జన్మ దిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురు కులాల్లో అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి.యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సావిత్రీ బాయి పూలే తో కలిసి అణగారిన వర్గాల మహిళలకు, పిల్లలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి, భారత దేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల స్కూల్ మరియు కాలేజీల్లో జనవరి 9న అధికారికంగా నిర్వహించాలని గత నెలలో మైనారిటీ గురుకులాల కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్, మైనారిటీ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి, డైరెక్టర్ మైనారిటీ కార్యదర్శి లకు లేఖలు రాయడం జరిగిందని స్పందించిన ప్రభుత్వం జనవరి 9న ఫాతిమా షేక్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల స్కూల్,కాలేజీలలో నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని అన్నారు.

# పోగొట్టుకున్న సర్టిఫికెట్ అప్పగింత



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- పోగొట్టుకున్న సర్టిఫికెట్స్ ను నిజాయితీగా కొందరు అప్పగించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన బానోత్ భద్రమ్మ తన పదవ తరగతి కి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను తీసుకొని కొత్తగూడెం వెళ్లే క్రమంలో కొత్తగూడెం క్రాస్ రోడ్ సమీపంలో జారిపోయింది. ఇదే క్రమంలో గుండాల మండలానికి చెందిన మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సి ఆర్ పి కు అవి దొరకడంతో వాటిని మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్ కు అందజేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ముత్యాలపాడు గ్రామానికి చెందిన బానోత్ భద్రమ్మ కు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది భాస్కర్ రావు, చందర్ రావు తో పాటు పలువురు ఉన్నారు.

## పినపాక శాసనసభ్యులు పాయంను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనాథ్



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వాసం శ్రీనాథ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ కి అలాగే పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల పరిధిలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో ప్రచార కమిటీ కో కన్వీనర్ వాసం శ్రీకాంత్ మండల నాయకులు భరత్ పాయం సూరయ్య బుర్ర రవి బాలకృష్ణ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**

**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్)- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# ఎమ్మెల్యే పూనమినేని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు



కొత్తగూడెం అర్బన్, సూర్య ( మేజర్ న్యూస్)- పారిశ్రామిక కేంద్రంగా ఉన్న కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ తో పాటు సుజాతనగర్ ప్రాంతాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మహిళా సంఘ సభ్యులు ఆలాభిషేకం నిర్వహించారు. బుధవారం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనమనేని తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ భాషాతో కలిపి ఉన్న చిత్రపటానికి పాలభిషేక కార్యక్రమాలు చేశారు. అలాగే పెద్ద ఎత్తున పూలు తల్లి పూలు జల్లి అభిమాని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నాయకురాలు కరుష రత్నకుమారి మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతోపాటు సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఈ రెండు పట్టణాల్లోని స్థలాలకు, ఇళ్లకు విలువలు పెరగడమే కాకుండా సామాన్య పేద ప్రజల జీవనోపాధి కూడా మెరుగుపడుతుందన్నారు. షాహినా, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, షమీం, అనసూయమ్మ, వీణ, జ్యోతి, శాంతి, బుజ్జమ్మ, కైసర్, నిర్మల, భారతి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు నిలిచిపోయిన వేతనాలు ఇవ్వాలి

**మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి: బిఎస్పి**

**ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేత**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిలిచిపోయిన వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు కోరారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు తాళ్లూరి రవి కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీ కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు అందడం లేదని,దీంతో వారి కుటుంబాలు గడవని పరిస్థితులను నెలకొన్నాయని తెలిపారు.మల్టీ పర్పస్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు పని భారం పెరుగుతోందని,దీంతో పలుచోట్ల ప్రమాదాలు సంభవించడం,కార్మికులు చనిపోయిన సంఘటనలను గుర్తు చేశారు.మల్టీ పర్పస్ వర్కర్స్ విధానంతో గతంలో గుండెపుడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుడు సురేష్ విద్యుత్ ప్రమాదం సంభవించిందని,చింతల తండా గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ బానోత్ తరుణ్ మల్టీ పర్పస్ పనుల్లో భాగంగా చెట్టు కొమ్మలను కొడుతున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి,నిలిచిపోయిన కార్మికుల వేతనాలు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి గార్లపాటి సైదులు,ఎం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# స్టీఫెన్ హాకింగ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి: సతీష్ గుండపునేని

**యువత ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలి**

**టివిపిఎస్ ఆధ్వర్యంలో స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు**



కొత్తగూడెంసూర్య (మేజర్ న్యూస్)- దివ్యాంగులలో అత్యంత మేధావిగా పేరుగాంచిన స్టీఫెన్ హాకింగ్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ల సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ నాడీ మండలానికి సంబంధించిన జబ్బు వల్ల క్రమక్రమంగా శరీర భాగాలు చచ్చుబడి చక్రాల కుర్చీకే పరితమైన, తన మెదడును ఉపయోగించి కృష్ణబిలివాలపై పరిశోధన చేసి కొత్త కొత్త విషయాలు కనుగొన్న స్టీఫెన్ హాకింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని, ప్రస్తుతం యువత ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా లేని వాటి గురించి లోచించడం బాధాకరమని. స్టీఫెన్ హాకింగ్ వీల్ చైర్ కే పరిమితమైన తన ఆలోచనలను కంప్యూటర్తో అనుసంధానించి ఖగోళ శాస్త్రంపై విస్తృత ప్రయోగాలు చేసి విజయం సాధించారని. ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో తర్వాత అంత గొప్ప శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అని అనడంలో అతిశయోక్తి లేదని, తను వైకల్యంతో ఉన్నప్పటికీ దిగులు చెందకుండా పట్టుదలతో, ఆత్మ స్థైర్యంతో దివ్యాంగులలో అత్యంత మేధావిగా పేరుగాంచిన స్టీఫెన్ హాకింగ్ జీవితాన్ని దివ్యాంగులతో పాటు యువత కూడా ఆదర్శంగా తీసుకొని వారు ఎంచుకున్న లక్ష్యాల వైపు ప్రయాణించి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రవీణ్, జగ్గ దాస్, నయీమ్, చాంద్ పాషా, రమేష్, సతీష్, కరుణాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు



కొత్తగూడెం క్రైమ్ /కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఒకటవ టౌన్ పరిధిలోని కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులకు సిఐ కరుణాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్దేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ తోపాటు, సింగరేణి అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలమైన విప్లవం కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం.

### 18న కొత్తగూడెంలో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా సాగిస్తున్నాయని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడిగా ఉపసంహరణ ఉద్యోగ ఉపాధి వేతనాల పెరుగుదల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమస్యల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా కొత్తగూడెంలో జనవరి 18 జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్ట్యూ ) ఉపాధ్యక్షులు జే సీతారామయ్య అన్నారు. దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టియులు సంయుక్త%శీ%గా చర్చలు జరుపుకొని విలీనానికి సిద్ధమైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విలీన సభను కొత్తగూడెం క్లబ్లో ఈ నెల 18 నిర్వహిస్తున్న సందర్భంగా ఐఎఫ్ టియు కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఇఫ్ట్యూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జె .సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి విలీన సభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో,మోటార్ కార్మికులు,భవన నిర్మాణ, హామాలి కార్మికులు, ఇతర అన్ని విభాగాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరావు,సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్,రామక్రిష్ణ, కొండలరావు, నరసింహ,లక్ష్మి, కళ్యాణి,దేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి,ట్రాక్టర్ సీజ్

### వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై రవి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న జెసిబి,ట్రాక్టర్ ను జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై రవి వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు కు చెందిన ఓ వ్యక్తి జూలూరుపాడు రైతు వేదిక సమీపంలోని రెవెన్యూ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబి,ట్రాక్టర్ల సాయంతో అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్నట్లు సమాచారం అందిందని,తమ సిబ్బందితో వెళ్లి మట్టిని తోడుతున్న జెసిబి,తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి,ట్రాక్టర్ పై తగు చర్య నిమిత్తము మండల రెవిన్యూ అధికారులకు అప్పగించామని ఎస్సై రవి తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూముల్లో మట్టిని తరలిస్తూ వ్యాపారం నిర్వహించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై హెచ్చరించారు.

# రద్దుచేసిన పాసు బుక్కులను పునరుద్ధరించండి





### ఎమ్మెల్యే కూనంనేని ఆదివాసీ, దళిత, బీసీ రైతుల వినతి

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు, మోకాళ్లగుంపు, మాదిగపోలు ఆదివాసీ, దళిత, బీసీ రైతులు బుధవారం కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని.సాంబశివరావు ని కలిసి వినతి పత్రం అందజేశారు. లోతువాగు ప్రాంతంలో సర్వే నెంబర్ 17లో 1956 సంలో 54 మంది నిరుపేదలకు 250 ఎకరాలకు నాటి సోషల్ వెల్ఫేర్, రెవిన్యూ శాఖలో సంయుక్తంగా పట్టాలు ఇచ్చారని, వాటిని 2016 –17 సం,,వరకు సేద్యం చేస్తూ తరతరాలుగా జీవించామని, 2017 సం,,లో నాటి ప్రభుత్వ పాలకులు మా పట్టభూములను బలవంతంగా అటవీశాఖ వారికి స్వాధీనం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో కొత్తగా రెవిన్యూ చట్టం ద్వారా మా భూములకు రద్దుచేసిన పాసు బుక్కులను పునరుద్ధరించి రైతు భీమా, రైతు భరోసా, రైతు రుణాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ,సీనియర్ నాయకులు పూణె%శీ%. శ్రీనివాస్, తాటి. పద్మ, సత్యం, రుక్మిణి, లోతువాగు, మోకాళ్లగు%శీ%పు, మాదిగపోలు, రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం బొజ్జాయిగూడెం గ్రామంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుని మండల ప్రజలతో పాటు, ఇల్లందు నియోజకవర్గ ప్రజలు అందరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, శివ పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని తులస్య తండా గ్రామంలోగల వృద్ధులకు బొమ్మనపల్లి విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ బుధవారం చేసినట్లు తెలిపారు. గ్రామంలో గల పదిమంది వృద్ధులు చలికాలంలో వారు ఇబ్బంది పడకూడదని ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహ అధ్యక్షులు వి హాధిరం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి రమేష్ బాబు, గ్రామ సంక్షేమ సంఘం నాయకులు జి.రవి, వి ప్రభాకర్, ఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,ఉద్యోగ పెన్షనర్ల సమస్యల సాధనే తన జీవితలక్ష్యం




### పి ఆర్ టి యూ ఎం ఎల్ సి అధికార అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి

**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగుల , పెన్షనర్ల సాధన , అభ్యున్నతి తన జీవిత లక్ష్యం అని పి ఆర్ టి యూ ఎం ఎల్ సి అధికార అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు . బుధవారం సాయంకాలం భద్రాద్రి జిల్లా పి ఆర్ టి యూ జిల్లా కార్యాలయం లో జరిగిన జిల్లా లోని మండల అధ్యక్షుల కార్యదర్శుల ప్రత్యేక సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో తాను ఎం ఎల్ సి అభ్యర్థి గా మీముందుకు వస్తున్నానని తనని గెలిపిస్తే తాను ఏ రాజకీయ పార్టీ కి వత్తాసు పలకక మరియు ఆ పార్టీ లలో చేరకుండా కేవలం మన సమస్యల కొరకే కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ,పీఆర్సీ ని, పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేసినారు . దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సీపీఎస్ మరి ఇతర సమస్యలను శాసనమండలి లో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఒప్పించి పరిష్కరించే సత్తా తనకే ఉందని , తనని గెలిపించాలని కోరినారు . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు డి . వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పీఆర్టీయూ ఉపాధ్యాయ ఉద్యోగుల కొరకు నిరంతరం రాజీ లేని పోరాటం చేస్తూ దని తెలిపారు .జిల్లా ప్రధాన కార్యదర్శి బి . రవి మాట్లాడుతూ పీఆర్టీయూ అధికార అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా జిల్లా రాష్ట్ర మండల నాయకులు జహంగీర్ షరీఫ్ నర్సయ్య రవీందర్ ఆరిఫ్ శ్రీనివాసరావు సంగమేశ్వర్ రావు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.




# రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

### అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫారూఖ్



**పాల్వంచ్ల, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫారూఖ్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రోడ్లపై ఎలా ప్రవర్తించాలో, పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి సూచనలను అందించారు. రహదారి చిహ్నాల ప్రాముఖ్యతను తెలియజేసినారు. రోడ్డు భద్రతా జాగ్రత్తల గురించి వివరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బాలు ఇతర ఉపాధ్యాయులు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సామ్యూల్ సుధాకర్‌కు ఘన సన్మానం చేసిన రజాక్





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** సింగరేణి సంస్థ నందు వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి జి.ఎం వెల్ఫేర్ గా కార్పొరేట్ లో పనిచేసి కొన్ని అనివార్య కారణాలవల్ల ఉద్యోగానికి రాజీనామా చేసినటువంటి సామ్యూల్ సుధాకర్ కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లాస్ లోని వారి ఇంటి వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లో పని చేసినప్పుడు సామ్యూల్ సుధాకర్ పబ్లిక్ హియర్ రింగ్స్ సక్రమంగా నడవడానికి వారు ఎంతో దోహదపడ్డారన్నారు . కరోనా సమయంలో అన్ని రకాల సదుపాయ ఏర్పాట్లు చేసేటట్లు చూడడంలో ముఖ్యపాత్ర వహించారని, ముఖ్యంగా రుద్రంపూర్ , సత్తుపల్లి కి సంబంధించి మెడికల్ ల్యాబ్ ఏర్పాటు చేయుటలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు . వారికి అభినందనలతో పాటు ఆరోగ్యం మంచిగా ఉండాలని రజాక్ ఆకాక్షించారు . సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సామ్యూల్ సుధాకర్ కి ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ బీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, డి శంకర్ బాబు, సాగర్, ఐఎన్టియుసి నాయకులు బోరింగ్ శంకర్, కలవల శ్రీనివాస్, హనూక్ రాజ్, సీతారామరాజు, యాకుబుద్దీన్, జయరాజ్, సాంబశివరావు, భాను కమల్, డి శ్రీనివాస్, డి. ఉమేష్, ప్రేమ్, ప్రవీణ్, ఎస్. ప్రభాకర్, సమ్మిరెడ్డి, తిరుపతి, రాంధాని, రవీందర్,టి వెంకటేశ్వర్లు,ఐ.శ్రీనివాస్,లెనిన్ బాబు, టి రమేష్, సిహెచ్ నరేష్, రఫీ, మైనుద్దీన్, నవీన్,వెంకటస్వామి, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదే

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్‌కు అభినందనలు తెలిపిన నేతలు



**మణుగూరు రురల్ ,సూర్య (మేజర్ న్యూస్) –** గడిచిన పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నెముకగా ఉండాలని భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. ఎమ్మెల్యే పాయం, నాయకులు బ్రహ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ వరకు చెప్పట్టనున్న విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటుగా గెలుపొందిన నాయకులను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ఏర్పడాలని కలసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏలాంటి కేసులకు భయపడకుండా పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా యువజన కాంగ్రెస్ ఉన్నటువంటి పలువురు నాయకులను వారి పనితీరుతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక వడిదోడుకులకు గురై కేసులు నమోదు చేయబడిన వారిని అభినందించి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలో యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం చీకటి కార్తీక్ వెంట గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామూర్తి, స్థానిక నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

## టి పి టి ఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** పి టి ఎఫ్ డైరీ, మరియు, క్యాలెండర్‌ను బుధవారం మండల పరిధిలోని అనంతోగు ఆశ్రమ పాఠశాల ఆవరణలో మండల విద్యా శాఖాధికారి కొమరం శాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు కృషి చేయా ల న్నారు. దేశ భవిష్యత్ రూపు దిద్దేది తరగతి గది అన్నారు.విద్యార్థుల చదువులవిషయం లో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు కీలక పాత్ర పోషించాలన్నారు.ఒక వైపు రాజ్యాంగం కల్పించి న హక్కులు, అవకాశాలు పొందలేక మరో వైపు వివిధ ప్రభావాలకారణం గా చెడు అలవాట్ల నుండి బయట పడలేక విద్యార్థి దశ ఇబ్బంది పడుతుందని. హానికరప్రభావాలను సరిదిద్ది పిల్లల్ని భవిష్యత్ కోసం సిద్ధపరచాలంటే అది పాఠశాలల ద్వారా నే సాధ్యం మన్నారు. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడు తూ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐ టి డి ఏ భద్రాచలం పరిధిలో గల ప్రభుత్వగిరిజన ప్రాథమిక పాఠశాల ల కు స్కావెంజర్స్ ను నియమించాలి.వివిధ రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి. సి పి యస్ విధానం రద్దు చేసి ఓ పి యస్ విధానం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల సమగ్ర ఇంటింటికుటుంబం సర్వే లో పాల్గొన్నసూపర్ వైజర్లకు, ఎన్యు మ రేటర్ల కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని, మరియు సర్వే విధులు నిర్వహించిన వారందరికీ హాజరు ధ్రువపత్రాలు జారి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమము లో టి పి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బానోత్ భోజ్య, ఈసం, ముత్తయ్య, బిక్షమయ్య, లాలయ్య, రామయ్య,రామకృష్ణ,రవి,లక్ష్మినారాయణ,సంపత్,రాజా, భద్రు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి




### పాల్వంచ ఏజెన్సీనా కాదా .? కలెక్టర్ ప్రకటించాలి

### అర్బన్ స్వభావం లేని సుజాతనగర్ ఏడు పంచాయతీలను కార్పొరేషన్ లో కలపొద్దు.

### విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం ,సూర్య( మేజర్ న్యూస్ )–** ప్రభుత్వం ప్రకటించిన కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కార్పొరేషన్ ప్రకటన చేయడం వలన ఉపయోగం లేదని అభిప్రాయపడ్డారు. పాల్వంచ మున్సిపాలిటీ ఏజెన్సీలో 1/70 పరిదిలో ఉందని ఎన్నికలు జరపడం లేదని చట్ట పరమైన ఈ అంశం పట్ల ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కార్పొరేషన్ ఏర్పాటు అనేది అసంబద్ధంగా ఉందని అన్నారు.పాల్వంచ ఎజెన్సీనా కదా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.మణుగూరు భద్రాచలంలో కూడా ఇదే విధంగా ఎన్నికల ప్రక్రియ లేకుండా అధికారుల పాలనలో ఉన్నాయని తెలిపారు.అలాంటి పరిస్థితి కొత్తగూడెంకు కూడా వస్తె కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు అవుతుందని ఎద్దేవా చేశారు.ఏజెన్సీ చట్టాలు ఆటంకం లేకపోతే కొత్తగూడెంకి ఇరువైపులా ఉండి అభివృద్ధి చెందుతున్న చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి మండలాలను వదిలేసి సుజాత నగర్, పాల్వంచ మండలాలు కలపడం బౌగోళికంగా కూడా లోప భూయిష్టంగా ఉందని అన్నారు.రూరల్ ప్రాంతంగా ఉన్న సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు కార్పొరేషన్ లో కలపడం వలన ఉపాధి హామీ పథకం దెబ్బతింటుందని పూర్తిస్థాయి అర్బన్ స్వభావం రాని ఈ గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజలపై పన్నుల భారం కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.సుజాత నగర్ ను మండలంగానే కొనసాగించాలని ఆయన సూచించారు.చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించకపోవడం వలన ప్రజలలో అనేక రకాల అనుమానాలకు అవకాశం ఏర్పడుతుందని అందుకని శాస్త్రీయ పద్ధతిలో కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సూచించారు.లేని పక్షంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,రాజకీయ నాయకుల అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు అవుతుందని ఆరోపించారు.కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు సమస్యలు ఏమిటి అని చర్చించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాజకీయ పార్టీలు ప్రజల అభిప్రాయం కూడా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అభివృద్ధికి సిపిఎం వ్యతిరేకం కాదని ఎయిర్ పోర్టు ఔటర్ రింగ్ రోడ్డు పాల్వంచ బైపాస్ రోడ్లను స్వాగతిస్తున్నామని అలాగే ఏజెన్సీ చట్టాలకు విఘాతం లేకుండా, అర్బన్ స్వభావం లేని సుజాత నగర్ మండలంలో ఏడు గ్రామ పంచాయతీలను మినహాయించి ఏర్పాటయ్యే కార్పొరేషన్ ను స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 09 జనవరి 2025

# కరాటే పోటీలో తడాక చూపిన బేబి మూన్ విద్యార్థులు

## -జాతీయస్థాయిలో ప్రతిభను చాటిన బేబీ మూన్ విద్యార్థులు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలోని బేబిమూన్ పాఠశాలకు చెందిన ఫస్ట్ క్లాస్ స్టూడెంట్స్ సోదరులైన ఎండి రయాన్, ఎండి అయాన్ ఇరువురు చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక రంగాలలో తమ అద్భుత ప్రతిభను చాటు తూ పలువురి ప్రశంసలను పొందుతూ శభాష్ అనిపించుక ుంటు న్నారు. ఈనెల 5వ తేదీన జాతీయ కరాటే ఛాంపియన్షిప్ స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వారు నిర్వహించిన కరాటే పోటీలో సోదరులు ఇరువురు తమ అత్యుత్తమ ప్రతిభను చాటి కరాటే పోటీలో ఎల్లో బెల్ట్లు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపును పొంది ఔరా అనిపించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగవేలాదిమంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని అనేక రంగాలలో స్థిరపడేలాగా అత్యుత్తమ విద్యాం ్థులుగా పౌరులుగా జాతి సంపదగా తీర్చిదిద్దటంలో తాము ఎంతో కృషి చేస్తున్నామని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పురరజనులకు ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో కూడా మరిన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా వారిని ప్రశంసిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ గత 46సంవ త్సరాల సుదీర్ఘకాలం నుంచి మా పాఠశాలలో విద్యనభ్యసించిన ఎందరో ఆణిముత్యాలాం టివిద్యార్థులు దేశ విదేశాల్లో పలు రంగాలలో పనిచేస్తూ తమ ప్రతిభ పాటవాలు ప్రపంచానికి చాటుతూపాఠశాల పేరు ప్రఖ్యాతులను ఖండాంతరాలలో కూడా విస్తరింపజేస్తున్నందుకు ధన్యవా దాలు తెలిపారు ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ చదువుతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చు కోవాలని ఈ సందర్భంగా వారిని మనస్పూర్వకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ అన్ని రంగాలలో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# బిజెపి నాయకులు దాడిని తీవ్రంగా ఖండించిన- వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు రమేష్ బిదూడి వెంటనే ప్రియాంక గాంధీ కి క్షమాపణ చెప్పాలని ఎరుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ మరియు పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం స్త్రీలను అవమానించడం బిజెపి పార్టీ నాయకులకు ఆనవాయితీగా పెట్టుకున్నారని విమర్శించారు. భారతదేశంలో స్త్రీలు దేవత మూర్తుల తో సమానమని అలాంటి వారి పట్ల అనుషిత వ్యాఖ్యలు చేయటం హేమమైన చర్యని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని సుధాకర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు శీలం శ్రీనివాసరెడ్డి పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి మండల సీనియర్



నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అనుమోలు. వెంకట కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య,మీడియా చైర్మెన్ మల్లెల లక్ష్మణరావు షేక్ ఇస్మాయిల్ జానీ భాష కడియం శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, పసుపులేటి వెంకటనారాయణ,మొగిలి అప్పారావు,బుర్ర వెంకటనారాయణ,బొబ్బిళ్ళ పాటి బాబురావు,గుర్రాల పుల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీను మంద కాంతారావు,పి .ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చందు 'క్లిక్' కి జాతీయస్థాయిలో బహుమతి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న చందు కి జాతీయస్థాయిలో ఘనత లభించింది. జనవరి 5 6 తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలోని సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో కన్సోలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని 'బోండాస్' అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాలపై ఈ వర్క్ షాప్ జరిగింది. ఇందులో సీనియర్ ఫోటోగ్రాఫర్లతో పోటీపడిన చందు కి కన్సోలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందు జాతీయస్థాయిలో కన్సోలేషన్ బహుమతి సాధించడం పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు, టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, క్యాంపు కార్యాలయ సిబ్బందితో పాటు జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన లింగాల రవికుమార్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తుంబూరి దయాకర్ రెడ్డిని లింగాల రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు**

# జోరుగా పీడీఎస్ బియ్యం అక్రమ దందా..

## పట్టించుకోని సంబంధిత అధికారులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ప్రభుత్వం పేదలకు ఆహారం కొరత లేకుండా ప్రతినెలా రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ల ద్వారా అందిస్తున్నది. కానీ కొందరు డీలర్లు పీడీఎస్ బియ్యం అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టించి లాభాలు గడిస్తున్నారు. గతంలో రేషన్ బియ్యం దందా కొందరు రాజకీయ నాయకుల కనుసైగల్లోనే నడిచేదనే చర్చ జరిగింది. కానీ ఇప్పుడు ఈ దందా అంతా రేషన్ డీలర్ల ఆధ్వర్యంలోనే సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ రేషన్ దందా అంతా తిరుమలాయపాలెం మండలానికి సరిహద్దుల్లో ఉన్న గ్రామాల నుంచి అక్రమంగా రేషన్ బియ్యం జోరుగా తరలిస్తున్నారని అధికారులకు తెలిసినా చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారంటే ఏదో మతలబు ఉందని పలువురు అనుకుంటున్నారు. ప్రస్తుతం దందా అంతా రేషన్ డీలర్ల కేరాఫ్ అడ్రస్‌గా మారిందని సంబంధిత అధికారులకు భారీమొత్తంలో ముడుపులు అందుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు .దందా ఇలా..ప్రభుత్వం ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారుల ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తారు. సివిల్ సప్లై అధికారులు ఆ రేషన్ షాపుల కార్డులను బట్టి ఏ షాపునకు ఎంత రేషన్ బియ్యం అందించాలో ఆ షాపులకు గోదాంలో కాంటా వేసి లారీల ద్వారా డీలర్లకు అందజేస్తారు.

ఈ రేషన్ బియ్యాన్ని అక్కడున్న కార్డుదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. రేషన్ బియ్యాన్ని కార్డు ఉన్న వాళ్లంతా రేషన్ బియ్యం తీసుకపోకపోవడం, అలాగే రేషన్ బియ్యం తినలేనివారు ఆ బియ్యాన్ని డీలర్లకే కేజీకి రూ.8 నుంచి రూ.12కు విక్రయిస్తారు. డీలర్లకు ప్రతినెలా ఎంత కోటా సరిపోతుందో ముందస్తుగానే గుర్తించడంతో ఆ మిగులు బియ్యాన్ని రేషన్ షాపులకు రాకుండానే డీలర్లు గోదాం వద్ద ఉన్న అధికారులను మెయింటైన్ చేసి అక్కడే నిల్వచేసి లారీల ద్వారా రాత్రివేళలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

కొందరైతే ఏకంగా ఊరికి వచ్చిన రేషన్ లారీ దగ్గర ప్రైవేట్ వాహనం పెట్టి దర్జాగా లోడ్ చేసి అక్రమార్కులకు రేషన్ తరలిస్తున్నారని సమాచారం.అధికారుల హస్తం..!?ఈ రేషన్ బియ్యం దందాలో అధికారుల హస్తం కూడా ఉన్నట్లు వినికిడి. ప్రతిరోజూ రాత్రివేళలో పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులకు ఈ అక్రమ దందా బియ్యం లోడుతో వెళ్తున్న ఆటోలు, బొలెరో వాహనాలు కనిపించడం లేదా? అని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఊరి చివర, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లే అడ్డాలు..మండలంలో పీడీఎస్ బియ్యం దందా కొనసాగుతున్నది. అక్రమ రవాణాదారులు సిండికేటుగా ఏర్పడి, రేషన్ బియ్యాన్ని ద్విచక్రవాహనాలు, ఆటోలు, టాటాఏసీ వాహనాల్లో బియ్యం బస్తాలను తీసుకొచ్చి.. పాత రైస్‌మిల్లులు, రోడ్డు సౌకర్యం ఉండి ఊరు చివరన ఉన్న ఇళ్లలో అడ్డాలుగా ఏర్పాటు చేసుకొని, డంప్ చేస్తారు. భారీ మొత్తంలో జమచేసిన తర్వాత రాత్రి సమయాల్లో లారీల్లో అక్రమంగా తరలిస్తున్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసినస్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ (ఎస్ బిఎంజి) కన్సల్టెంట్స్

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 8 ఎర్రుపాలెం మండలంలోని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలలో భాగంగా జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల యొక్క జీతాలు గత (5) నెలలుగా రాకపోవడంతో వారి రోజువారీ జీవితంలో అనేక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు వారి యొక్క సమస్యలపై డిప్యూటీ సీఎం ను కలిసి ప్రత్యేక చొరవ తీసుకొని మా యొక్క జీతాలను ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ మహబూబాబాద్ జిల్లా కన్సల్టెంట్ సిహెచ్ రవికుమార్, ఖమ్మం జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కన్సల్టెంట్స్ అనూప్, జుక్రియా తదితరులు పాల్గొని డిప్యూటీ సీఎంకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన

-వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజియన్ నాయకులు
-వాసవి భవన్లో క్లబ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం
-హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని వాసవి భవన్లో జరిగిన నేలకొండపల్లి,ముదిగొండ, కూసుమంచి మండలాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు హాజరై మాట్లాడుతూ... జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు గారి చేత ప్రమాణ స్వీకారం చేసిన వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు నాగుబండి డాక్టర్ శ్రీనివాసరావు , మేళ్లచెరువు సర్వేశ్వరరావు, బో నగిరి రామసేసయ్య, కొత్త కిరణ్, కొత్త నవ్య, కొత్త శారదా దేవి, వరగాని లక్ష్మీనారాయణ, గుండా అంజయ్య, వరలక్ష్మి తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన కార్యదర్శి కోశాధికారులను ప్రమాణం స్వీకారంచేసిన పిదుప అభినందించారు. గౌరవంగా ఇచ్చిన పదవులకు వన్నె తేవాలని చెప్పారు అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. బహుమతులు అందించిన దాతలు దోసపాటి చంద్రశేఖర్, అచ్యుతరామయ్య, నాగేశ్వరరావు 10 సంతూర్ కంపెనీ వాచీలు ఉదయ సాయి బేకరీ మాటూరి సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రతి ఒక్కరికి వాసవి క్లబ్ నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ మాచెట్టి వరప్రసాద్,క్యాబినెట్ ట్రెజరర్ దివాకర్ గుప్తా, ఫాస్ట్ గవర్నర్ గల్లా జగన్మోహన్రావు,జిల్లా ఆఫీసర్స్ రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల జయశ్రీ,కొత్త రమేష్,దోసపాటి ఉషారాణి,కందికొండ వెంకటేశ్వర్లు,కొత్త అరుణ, శరబ్ పవన్,క్లబ్బు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలొప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నాం...

**-బ్యాలెట్ పేపర్ల ముద్రణ టెండర్ కూడ పూర్తి,-జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**








**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికలొప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని జిల్లా పంచాయతీ అధికారి పి.ఆశాలత పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మంచినీటి కుళాయిలు,టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఏజెన్సీ నిర్వహకులకు, ఉపాధ్యాయుల కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె విలేకర్ల తో మాట్లాడారు... ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు సిబ్బంది ని నియామకం చేశాం.బ్యాలెట్ బాక్స్ లు క్లినింగ్ చేసి ఉంచామన్నారు.పేపర్ల ముద్రణ సెతం టెండరింగ్ పూరి చేసినట్లు పేర్కొన్నారు.సర్పంచులకు వివిధ రకాల 12 గుర్తులతో ముద్రలను చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ముద్రణను పోలీసు బందోబస్తు నోడల్ అధికారుల సమక్షంలో భద్రత నడుమ చెయ్యి అన్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇంటి పనులు వసూల్లో రాష్ట్రంలో ఆరో స్థానంలో ఉన్నట్లు తెలిపారు.ఇప్పటివరకు 40% మాత్రమే పూర్తి చేసినట్లు తెలిపారు.

ఫిబ్రవరి నాటికి నూరు శాతం వసూలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పారిశుద్ధం పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.మధ్యాహ్నం భోజనంలో కచ్చితంగా మెనూ అమలు చేయాలని సూచించారు .ఏజెన్సీలు నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఆమె వెంట మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారం ఏర్పాటు చేయడం జరిగినది

**– ముక్కోటికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోగలరు,– జూలకంటి సతీష్ కుమార్ చైర్మన్ శ్రీ రంగనాథ భక్తబృందం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో ది.10-01-2025 శుక్రవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 2 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకము . ఉదయం 4-30 గం.లకు ఆండాళ్ అమ్మవారి పల్లకి సేవ , ఉ. 5-30 గం.లకు ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుగుతుందని అన్నారు . వైకుంఠ ఏకాదశి రోజున సాయంత్రం శ్రీ రంగనాథ స్వామి వారి గ్రామోత్సవం (ఊరేగింపు) , 11-01-2025 శనివారం ద్వాదశి కుడారోత్సవం సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి వారికి 108 గిన్నెలతో పాయసం నివేదన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం , ది.13-01-2025 సోమవారం గోదా శ్రీ రంగనాథ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైకుంఠద్వారంలో శ్రీరంగనాథ స్వామి వారిని దర్శించుకొని ఉత్తర ద్వార దర్శన పుణ్యఫలాన్ని పొందాలని చైర్మన్ జూలకంటి సతీష్ కుమార్ , ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , వెంకట కృష్ణమాచార్యులు ఆచార్య సాందీప్ లు కోరారు .

# మతిస్థిమితి లేని యువకుడు..... బ్లేడ్ తో చేయి కోసుకుని....



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మతిస్థిమితం లేని ఓ యువకుడు బ్లేడ్ తో చేయి కోసుకుని పరుగులు తీశారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని మంగాపురంతండా కు చెందిన జీ.నాగేశ్వరరావు (20) అనే యువకుడు కు మతిస్థిమితం లేకపోవటంతో బుధవారం బ్లేడ్ తో చేయి కోసుకుని గ్రామంలో పరుగులు తీశాడు.స్థానిక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి రక్తం చేతులతో గంటను కొట్టటం, ఆరుపులు కేకలతో వింతగా ప్రవర్తించటంతో ఆందోళన చెందారు.స్థానిక ఉపాధ్యాయులు గ్రామస్తులకు సమాచారం అందించారు.వారు బంధించి 108 కు ఫోన్ చేయటంతో సిబ్బంది. ఘటనా స్థలం కు చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో వైద్య పరీక్షలకు చేయించారు.

## ఆడ దూడలు పుట్టే సెమన్ అందుబాటులో ఉంది

**-మేలు జాతి వలన పాల దిగుబడి వస్తుంది**
**-జిల్లా పశువైద్యాధికారి డాక్టర్.కె. వెంకటనారాయణ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఆడ దూడలు పుట్టే సెమన్ ను సబ్సీడీ పై అందించనున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్.కె.వెంకటనారాయణ తెలిపారు.మండలం లోని అప్పలనరసింహాపురం లో బుధవారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించారు. మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాడి ద్వారా రైతులు ఆర్థికా స్వాలంభన సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని పేర్కొన్నారు.ఆడ దూడల జననం కోసం ప్రత్యేకంగా సెమన్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఒక్కో దాని ఖరీదు రూ.825 ఉండగా, ప్రభుత్వం రూ.625 సబ్సీడీ అందిస్తుందని అన్నారు. మిగతా రూ.200 లు రెతులు చెలించాలని సూచించారు.అదే విధంగా గొర్రెలు,మేకలు,పందులు,నాటు కోళ్లు పెంపకం కోసం ప్రత్యేకంగా యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వీటికి 50% సబ్సిడీని అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పాల దిగుబడిలతో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న గోపాలమిత్ర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా మీరు జాతి పశువులను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ చైర్మన్ భూషయ్య, వైరా సంస్థ ఈవో కిషోర్, పశు వైద్యాధికారి భువనేశ్వర్, సూపర్వైజర్స్ శంకరయ్య, గోపాల మిత్రులు బోయపాటి నారాయణ, నరసింహారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా ప్రముఖ న్యాయవాది కె.కవిత శ్రీ రెడ్డి






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ న్యాయ వాది కొప్పుల కవిత శ్రీ రెడ్డి ని సంస్థ నేషనల్ చైర్మన్ స్వామి కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా నియమించారు . గతంలో కవిత శ్రీ రెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి ఈ అవకాశం ఇచ్చినట్లుగా సంస్థ నేషనల్ స్వామి తెలిపారు .

తనను నమ్మి , సంస్థ లో కీలక భాధ్యతలు అప్పగించినందుకు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు . సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని , వచ్చే నెల నుంచి జిల్లాల వారీగా కమిటీలు వేస్తామని , వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేస్తామని నూతనంగా ఎన్నుకోబడ్డ కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ కవిత శ్రీ రెడ్డి పేర్కొన్నారు .